Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 10

గురువారం, జూన్ 19, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## గుజరాత్‌లో వరద బీభత్సం.. 22 మంది మృతి



గాంధీనగర్: గుజరాత్ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాల్లో వరద బీభత్సం సృష్టించింది. ఎడతెరిపిలేని వర్షాల కారణంగా కాలువలు, నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కుండపోత వర్షాలు, వరదలతో రాష్ట్రవ్యాప్తంగా గత 48 గంటల్లోనే 22 మంది ప్రాణాలు కోల్పోయారని అధికారులు తెలిపారు. మంగళవారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురిసిన వర్షాలకు సంబంధించిన వివిధ సంఘటనలలో 18 మంది చనిపోయారు. బుధవారం బోటాడ్ జిల్లాలో తొమ్మిది మంది ప్రయాణికులతో వెళ్తున్న ఎకో కారు నదిలో కొట్టుకుపోవడంతో నలుగురు మరణించగా.. ముగ్గురు గల్లంతయ్యారని జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం అధికారి తెలిపారు.

# కేసీఆర్ సూచనతోనే బనకచర్ల!: సీఎం రేవంత్



### ఎంపీలతో సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్

- వృథాగా సముద్రంలో కలుస్తున్న 3 వేల టీఎంసీల గోదావరి జలాలను రెండు రాష్ట్రాలు వాడుకోవాలని నాటి సీఎం అన్నారు
- 2016 అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఈ మేరకు సూచించారు
- ఆ సూచనతోనే బనకచర్ల ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగింది
- 2019లో సీఎంలు కేసీఆర్, జగన్ నాలుగుసార్లు సమావేశమయ్యారు
- 400 టీఎంసీల గోదావరి జలాలు తరలింపుపై చర్చించారు..
- దాని ఆధారంగానే 300 టీఎంసీలు తరలించేలా ఏపీ ప్రతిపాదించింది
- నాటి అపెక్స్ కౌన్సిల్ సమావేశం మినిట్స్‌నే
- తెలంగాణకు గుదిబండగా మార్చాలని ఏపీ చూస్తోందన్న సీఎం

'చంద్రబాబు, కేసీఆర్ మధ్య సమస్యలు రావడంతో 2016 తర్వాత 3 వేల టీఎంసీల మిగులు జలాల అంశం మరుగున పడిపోయింది. ఆ తర్వాత 2019 ఆగస్టులో నాటి ఏపీ సీఎం జగన్‌తో ప్రగతిభవన్‌లో నాటి తెలంగాణ సీఎం కేసీఆర్ సమావేశమై మళ్లీ ఈ అంశాన్ని తెరపైకి తెచ్చారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం అని ఆ సమావేశంలో కేసీఆర్ అన్నారు. కేసీఆర్, జగన్‌లు ప్రగతిభవన్‌లో నాలుగుసార్లు సమావేశమై గోదావరి జలాలను రాయలసీమకు తరలించుకోవడంపై చర్చలు జరిపారు. గోదావరి జలాలను కృష్ణా, పెన్నా బేసిన్లకు తరలించడమే నాటి సమావేశాల లక్ష్యం. ఈ నేపథ్యంలోనే బనకచర్ల ప్రాజెక్టును ప్రస్తుతం ఏపీ చేపట్టింది. 400 టీఎంసీలను రాయలసీమకు తరలించాలని అప్పట్లో కేసీఆర్, జగన్ మాట్లాడుకున్నారు. అందులో భాగంగానే బనకచర్ల ప్రాజెక్టు ద్వారా నేరుగా 200 టీఎంసీలు, పరోక్షంగా 100 టీఎంసీలు కలిపి 300 టీఎంసీలను తరలిస్తామంటూ ఏపీ తాజాగా ప్రతిపాదించింది..'

- ముఖ్యమంత్రి రేవంత్

హైదరాబాద్: 'ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని కృష్ణా బేసిన్‌లో నిర్మాణంలో ఉన్న, ప్రతిపాదన దశలోని ప్రాజెక్టులకు వెయ్యి టీఎంసీలకి మించి నీళ్ల అవసరం. ఏటా 3 వేల టీఎంసీల గోదావరి జలాలు వృథాగా సముద్రంలో కలుస్తున్నాయి. నీటి లభ్యత ఉన్న నేపథ్యంలో రెండు రాష్ట్రాలు చర్చించుకుని నీళ్లను వాడుకోవాలని 2016 సెప్టెంబర్ 21న అప్పటి కేంద్ర జలశక్తి శాఖ మంత్రి ఉమాభారతి అధ్యక్షతన జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో నాటి తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రతిపాదించారు. ఏపీ సీఎం చంద్రబాబు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. 3 వేల టీఎంసీలు వృథాగా సముద్రంలో కలుస్తున్నాయని కనిపెట్టింది కేసీఆరే. ఆ నీటి వినియోగంపై నిర్ణయం తీసుకోవాలని సూచించింది ఆయనే. కేసీఆర్ సూచన నుంచే గోదావరి%-%బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగింది..' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అపెక్స్ కౌన్సిల్ సమావేశం మినట్స్‌లో కేసీఆర్ చేసిన సూచనలను రికార్డు చేశారని, ఆ మినట్స్ కాపీని ఎంపీలందరికీ అందజేస్తామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ చేపడుతున్న

(మిగతా 2వ పేజీలో)





# మావోయిస్టు అగ్రనేత గాజర్ల రవి ఎన్‌కౌంటర్

### ఏపీలోని కింటుకూరు అడవుల్లోఎదురుకాల్పులు..

### చలపతి భార్య అరుణ, మరో మహిళా మావోయిస్టు కూడా మృతి

### పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్న రవి

రంపచోడవరం : ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలంలోని కింటుకూరు అటవీ ప్రాంతంలో బుధవారం తెల్లవా రుజామున జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు కీలక నేతలు సహా ము గ్గురు మావోయిస్టులు మృతి చెందారు. కింటుకూరు అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో గ్రేహౌండ్స్ బల గాలు కూంబింగ్ ప్రారంభించాయి. ఈ నేపథ్యంలో మావోయి స్టుల కు, గ్రేహౌండ్స్ బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకు న్నాయి. ఈ ఘటనలో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఏఓబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి, 2004 శాంతి చర్చల ప్రతినిధి గాజర్ల రవి అలియాస్ గణేష్, అలియాస్ ఉదయ్, అలి యాస్ బిర్సు, ఏఓబీ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు అరుణ, ఏఓబీ జోనల్ కమిటీ ఏరియా కమిటీ సభ్యురాలు అంజు మరణించారు. వీరిలో రవి తెలంగాణ రాష్ట్రానికి చెందినవారు. ఆయన స్వస్థలం భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం వెలిశాల గ్రామం. అరుణ ఇటీవల ఎన్‌కౌంటర్‌లో మరణించిన కేంద్ర కమిటీ సభ్యుడు చలపతి భార్య. ఈమెది విశాఖ జిల్లా పెందుర్తి మండలం కరకవానిపాలెం. గాజర్ల రవి, అరుణపై పోలీస్ రివార్డులున్నాయి. మావో యిస్టులకు సంబంధించిన పలు కీలక సంఘటనల్లో వీరు పాల్గొన్నట్లు పోలీస్ కేసులు నమోదయ్యాయి. అంజుది ఛత్తీ స్‌గఢ్ అని తెలిసింది. కాగా సంఘటన స్థలంలో పలు ఏకే%-%47 తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

సేఫ్‌జోన్ అని..: ఆపరేషన్ కగార్ పేరిట దండకారణ్యాన్ని పోలీస్ బలగాలు జల్లెడపడుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వరు స ఎన్‌కౌంటర్లతో మావోయిస్టులకు గట్టి ఎదురు దెబ్బలు తగిలాయి. ఈ నేపథ్యంలో

(మిగతా 2వ పేజీలో)



## వాసాలమర్రిలో అర్హులందరికీ ఇండ్లు

కెసిఆర్ దత్తత గ్రామంలో నేడు మంజూరు పత్రాల పంపిణీ: మంత్రి పొంగులేటి వెల్లడి

ఎర్రవెల్లి ఫాంహౌస్ కోసం వాసాలమర్రిలో ఇండ్లు కూల్చేశారని వ్యాఖ్య

ఇండ్లు కోల్పోయిన వారందరికీ ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రకటన



## అజెండా 5ను ఎందుకు దాచారు? మాజీ మంత్రి హరీష్‌రావు



# డిజిటల్ భద్రతతోనే అభివృద్ధి

### ప్రస్తుత టెక్నాలజీ యుగంలో డిజిటల్ సెక్యూరిటీయే కీలకం

### గూగుల్ ఒక వినూత్న సంస్థ.. మాది ఒక వినూత్న ప్రభుత్వం

### గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ప్రారంబోత్సవంలో సీఎం రేవంత్

### ఆసియా-పసిఫిక్‌లో హైదరాబాద్‌లోనే మొదటి జీసెక్: శ్రీధర్‌బాబు

హైదరాబాద్: ప్రముఖ ఐటీ సేవల సంస్థ గూగుల్ ప్రారంభంతో ప్రపంచమే మారిపోయి మానవ జీవితం డిజిటల్‌మయంగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అయితే, గోప్యత, భద్రతకు డిజిటలైజేషన్ సవాలు విసురుతోందని, డిజిటల్‌గా సురక్షితంగా ఉంటేనే మరింత అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. గూగుల్ దివ్యశ్రీ భవన్‌లో కొత్తగా ఏర్పాటైన 'గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్'(జీసెక్)ను సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. అధునాతన సైబర్ సెక్యూరిటీ, భద్రతా పరిష్కారాల కోసం గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఉపయోగపడుతుందని సీఎం అన్నారు. జీసెక్ నైపుణ్యాభివృద్ధితో పాటు ఉపాధి కల్పనకు దోహదం చేస్తుందని, దేశ సైబర్ భద్రత ప్రమాణాలను పెంచుతుందని చెప్పారు. 'చెడు చేయొద్దనే గూగుల్ సంస్థ విధానాన్ని నేను ఇష్టపడతాను. గూగుల్ తరహాలోనే మా ప్రభుత్వం కూడా మంచి పనులు మాత్రమే చేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులకు అనువైన ప్రాంతం తెలంగాణ రాష్ట్రం. 2035 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్లకు చేర్చేదిశగా మా ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. మహిళలు, రైతులు, యువత కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు గూగుల్ మద్దతును కోరుతున్నా. తెలంగాణతో గూగుల్ సంస్థకు

(మిగతా 2వ పేజీలో)

# ఇరాన్ లొంగిపోయే ప్రసక్తి లేదు

### ఇరాన్ సుప్రీం నాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీ



ఇరాన్ లొంగిపోయే ప్రసక్తే లేదని సుప్రీం నాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీ నిర్ద్వంద్వంగా స్పష్టం చేశారు. అమెరికా సైనిక జోక్యం చేసుకునేపక్షంలో కోలుకోలేని విధంగా నష్టం కలిగించి తీరతామని అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ కు తీవ్ర హెచ్చరిక చేశారు.ఇజ్రాయెల్ తో వివాదం మధ్య ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలని ట్రంప్ జారీచేసిన బెదిరింపు తర్వాత బుధవారం సుప్రీంలీడర్ ఖమేనీ టెలివిజన్ లో జవాబిచ్చారు. ఇరాన్ బలవంతంగా రుద్దిన యుద్ధాన్ని ధైర్యంగా ఎదుర్కొని ఇరాన్ నిలబడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్, ఇరాన్ చరిత్ర తెలిసిన ఎవరూ ఇలాంటి బెదిరింపులకు దిగరు. ఇరాన్ దేశం ఎవరికీ లొంగిపోదు. ఒకవేళ అమెరికా సైనిక జోక్యానికి దిగితే, నిస్సందేహంగా కోలుకోలేని నష్టాన్ని చవిచూడక తప్పదని అమెరికా తెలుసుకోవాలని సుప్రీంలీడర్ ఖమేనీ స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ టెర్రరిస్ట్ యూదు ప్రభుత్వాన్ని కూడా

(మిగతా 2వ పేజీలో)

# ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరి అమానుషం: ప్రధాని మోడీ



తమ దేశపు పొరుగుదేశం (పాకిస్థాన్) ఉగ్రవాద జన్మస్థలం అయిందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ఉగ్రవాద సవాళ్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తే, అది మానవతకు ద్రోహం చేసినట్లే అవుతుందని ఆయన అన్నారు. ఉగ్రవాద సమస్యలను ఉపేక్షించడం తగదన్నారు. కెనడాలో జరుగుతున్న జి 7 దేశాల సదస్సులో ఆయన బుధవారం మాట్లాడారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్నందున , సీమాంతర ఉగ్రవాదానికి ఊతం ఇస్తున్నందున పాకిస్థాన్‌పై తక్షణ చర్యలు అవసరం అని ఆయన జి 7 దేశాల నాయకుల ఔట్‌రీచ్ సదస్సులో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ ఎప్రిల్ 22వ తేదీన కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ప్రస్తావించారు. పొరుగుదేశం వత్తాసుతోనే ఈ అమానుష చర్య జరిగింది. పాకిస్థాన్‌ను ఉపేక్షించడం , అమానుషానికి

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

గురువారం,
జూన్ 19, 2025

# డిజిటల్ భద్రతతోనే అభివృద్ధి

సుదీర్ఘ అనుబంధం ఉంది. విద్య, భద్రత, మ్యాప్‌లు, ట్రాఫిక్, స్టార్టప్‌లు, ఆరోగ్యం.. ఇలా అనేక రంగాలలో గూగుల్‌తో కలిసి పనిచేస్తున్నాం. గూగుల్ ఒక వినూత్న సంస్థ, మాది ఒక వినూత్న ప్రభుత్వం’అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

**ఏఐ యుగంలో సైబర్ సెక్యూరిటీ సవాలు: శ్రీధర్‌బాబు**

టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కేకొద్దీ అనేక సవాళ్లు ఎదురవుతున్నాయని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఒక్క క్షణం అప్రమత్తంగా లేకపోయినా సైబర్ మోసాల బారిన పడే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో గూగుల్ సంస్థ హైదరాబాద్‌లో ఆసియా పసిఫిక్ ప్రాంతంలోనే మొదటి జీసెక్‌ను ఏర్పాటు చేయడం ఆహ్వానించదగిన పరిణామమని అన్నారు. ‘సేఫ్ డిజిటల్ తెలంగాణ 2.0’లక్ష్యానికి అనుగుణంగా పాఠశాల స్థాయి నుంచే సురక్షిత ఇంటర్నెట్ వినియోగంపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సమావేశంలో ఎంపీ మల్లు రవి, గూగుల్ వైస్ ప్రెసిడెంట్లు అరిజీత్ సర్కార్, హీతర్ అడ్కిన్స్, విల్సన్ వైట్, గూగుల్ ఇండియా కంట్రీ మేనేజర్ ప్రీతి లబానా, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.

**భారత్‌లో తొలి సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్**

గూగుల్ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్లలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసినది నాలుగోది. ఆసియా పసిఫిక్ రీజియన్‌లో ఇదే మొట్టమొదటిది కావడం గమనార్హం. గత ఏడాది ఆగస్టులో సీఎం రేవంత్ అమెరికా పర్యటనలో భాగంగా గూగుల్ హెడ్ ఆఫీసును సందర్శించిన సమయంలో హైదరాబాద్‌లో జీసెక్ ఏర్పాటు కోసం చొరవ చూపారు. గత ఏడాది అక్టోబర్‌లో జరిగిన ‘గూగుల్ ఫర్ ఇండియా 2024’సదస్సులో భారత్‌లో జీసెక్ ఏర్పాటు చేస్తున్నట్లు గూగుల్ ప్రకటించింది. దీని ఏర్పాటుకు గత ఏడాది డిసెంబర్ 4న తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. అంతర్జాతీయ సెక్యూరిటీ హబ్‌గా జీసెక్ అధునాతన భద్రత, ఆన్‌లైన్ భద్రతా ఉత్పత్తుల అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్రత, అత్యాధునిక పరిశోధన రంగంలో పనిచేస్తున్న నిపుణులకు ఇది సహకార వేదికగా ఉపయోగపడుతుంది. జీసెక్ ద్వారా ఐటీ రంగంలో వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాల కల్పన జరుగుతుంది.

# ఇరాన్ లొంగిపోయే ప్రసక్తి లేదు

ఆయతుల్లా అలీ ఖమేనీ హెచ్చరించారు. ఇరాన్ ను ఎవరూ శాసించలేరని, యుద్ధాన్ని కానీ, శాంతిని కానీ బలవంతంగా రుద్దలేరని ఆయన హెచ్చరించారు. ఇజ్రాయెల్ మొదలు పెట్టిన ఈ యుద్ధాన్ని ధైర్యంగా ఎదుర్కొని దీటుగా నిలబడతామని సుప్రీ నాయకుడు అన్నారు. ఇజ్రాయెల్ దాడిలో తమ సీనియర్ సైనిక నాయకులు, భద్రతా సలహాదారులను కోల్పోయినప్పటికీ, చెక్కుచెదరని ధైర్యంతో ఇజ్రాయెల్ దాడులను ఖండించారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని అణచివేసేందుకు ఇజ్రాయెల్ చేపట్టిన రైజింగ్ లయన్ సైనిక చర్యలో అమెరికా ఇప్పటివరకూ ప్రత్యక్షంగా పాల్గొనకపోయినప్పటికీ, ఇరాన్ విషయంలో తన సహనం సన్నగిల్లుతోందని ట్రంప్ తన హెచ్చరికల ద్వారా స్పష్టం చేశారు.

**ట్రంప్ హెచ్చరికలు**

ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలని ట్రంప్ ఏకవాక్య హెచ్చరిక జారీ చేశారు. ఖమేనీ ఎక్కడ దాక్కున్నాడో అమెరికాకు ఖచ్చితంగా తెలిసినా, ఆయనను హతమార్చే ఉద్దేశ్యం ప్రస్తుతానికి తమకు లేదని ట్రంప్ తీవ్ర పదజాలంతో హెచ్చరించారు. కెనడాలో జరిగిన జి-7 దేశాల శిఖరాగ్ర సభనుంచి ఒకరోజు ముందుగానే బయలుదేరిన ట్రంప్ చేసిన వ్యాఖ్యలతో ఈ వివాదంలో అమెరికా సైనిక జోక్యం చేసుకోవచ్చుననే ఊహాగానాలకు దారితీసింది. ఇరాన్ %-% ఇజ్రాయెల్ మధ్య బుధవారం వరుసగా ఆరోరోజు పరస్పరం క్షిపణుల దాడులు జరిగాయి. ఫలితంగా 600 మందికి పైగా మరణించారు. ఇరాన్ గరిష్టంగా నష్టపోయింది.ఇజ్రాయెల్ దాడులలో ఇంతవరకూ 585 మంది బలయ్యారని ఇరాన్ ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది.

**ఇజ్రాయెల్ పై ఫత్తాహ్ -1 హైపర్ సోనిక్ క్షిపణి దాడి**

ఇజ్రాయెల్ తో మొదలైన ఈ యుద్ధంతో తొలిసారి ఫతాహ్ -1 హైపర్ సోనికి క్షిపణిని ప్రయోగించామని ఇరాన్ ప్రకటించింది. టెల్ అవీవ్ కూడా పేలుళ్లతో దద్దరిల్లింది. ఇరాన్ దాడులలో ఇప్పటివరకూ 24 మంది చనిపోయారని, 1300 మందికి పైగా గాయపడ్డారని ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇజ్రాయెల్ మాత్రం టెహ్రాన్, దాని చుట్టుపక్కల ప్రాంతాలనే ఎక్కువగా టార్గెట్ చేసింది.

# వాసాలమర్రిలో అర్హులందరికీ ఇండ్లు

**కెసిఆర్ దత్తత గ్రామంలో నేడు మంజూరు పత్రాల పంపిణీ: మంత్రి పొంగులేటి**

**ఎర్రవెల్లి ఫాంహౌస్ కోసం వాసాలమర్రిలో ఇండ్లు కూల్చేశారని వ్యాఖ్య**

**ఇండ్లు కోల్పోయిన వారందరికీ ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రకటన**

హైదరాబాద్:భువనగిరిజిల్లా వాసాలమర్రి గ్రామంలో ఇళ్ల నిర్మాణం పేరుతో మాజీ సిఎం కెసిఆర్ చేతిలో మోస పోయిన ప్ర జలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాసరెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం మంత్రి ఓ ప్రకటనను విడుదల చేశారు. వాసా లమర్రి గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు 20 20 నవంబర్ 1వ తేదీన ముఖ్యమంత్రి హోదా లో కెసిఆర్ ప్రకటించినట్లు మంత్రి గుర్తు చేశా రు. 2021 జూన్ 22వ తేదీన గ్రామసభ నిర్వ హించి స్థానికులతో సహపంక్తి భోజనం చేశా రని, బంగారు వాసాలమర్రిగా అభివృద్ధి చేసి, ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించి ఇస్తానని కెసిఆర్ హామీ ఇచ్చారన్నారు. కానీ, వాస్తవంగా ఆరోజు నుంచి ముఖ్యమంత్రి పదవి దిగిపోయే వరకు కెసిఆర్ వాసాలమర్రి వైపు కన్నెత్తి చూడలేదన్నారు. ఫాంహౌస్‌కు వెళ్లడానికి రోడ్డు విస్తరణ కోసం రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇళ్లను కూల్చివేసి నిలువ నీడ లేకుండా చేశారని పొంగులేటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇళ్లు కోల్పోయిన బాధితులు తాత్కాలికంగా గుడిసెలు, టెంట్లు వేసుకొని కాలం వెళ్లదీస్తున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. బంగారు వాసాలమర్రి దేవుడెరుగు ఉన్న ఇళ్లను కోల్పోయామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. వాసాల మర్రిలో అర్హులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు ఇవ్వబోతుందని, ఇప్పటికే అర్హులను గుర్తించామని ఆయన తెలిపారు. అర్హులైన 205 మందికి ఈ ఇళ్లను మంజూరు చేశామని, దీనికి సంబంధించిన మంజూరు పత్రాలను గురువారం స్వయంగా తాను అందచేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. దేశానికి దశ దిశ చూపిస్తానని ప్రగల్భాలు పలికిన కెసీఆర్ దత్తత గ్రామ ప్రజలకు పంగనామాలు పెట్టారని ఆయన ఎద్దేవా చేశారు. కొత్త ఇల్లు రాలేదు, ఉన్న ఇల్లు పోయిందని, ప్రజల అవసరాలను, ఆశలను వారి రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకున్నారని చెప్పడానికి వాసాలమర్రి గ్రామమే ఒక నిదర్శనమని మంత్రి పునరుద్ఘాటించారు.

**నేడు క్షేత్రస్థాయిలో పర్యటన**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించడానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం రెండు జిల్లాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బండ సోమారం, సూర్యాపేట జిల్లా మోతే మండలంలోని విభలాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించనున్నారు.

# మావోయిస్టు అగ్రనేత గాజర్ల రవి ఎన్‌కౌంటర్





పాపికొండలు, అభయార ణ్యంలోని కొండమొదలు, కింటుకూరు ప్రాంతాలను సేఫ్‌జోన్‌గా భావించిన మావోయిస్టులు ఇక్కడకు వచ్చినట్లు భావిస్తున్నారు. సుమారు ఆరునెలల క్రితమే పది మంది మావోయిస్టులు కింటుకూరు అటవీ ప్రాంతానికి వచ్చినట్లు నిఘా వర్గాలు పసిగట్టాయి. ఈ నేపథ్యంలో నెలరోజుల క్రితం వై. రామవరం%-%కొయ్యూరు అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే.

**అరుణ అలియాస్ అరుణక్క..**

వెంకటలక్ష్మి చైతన్య అలియాస్ అరుణ, అలియాస్ అరుణక్క (55) మెట్రిక్యులేషన్ వరకు చదువుకున్నారు. 20 ఏళ్ల వయస్సు లోనే మావోయిస్టు ఉద్యమం బాటపట్టారు. అమె తమ్ముడు గోపి అలియాస్ ఆజాద్ కూడా 2006లో అక్క మార్గంలోనే ఉద్యమంలో చేరాడు. 2016లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆజాద్ మృతిచెందారు. అరుణక్క మావోయిస్టు పార్టీలో ఏఓబీ స్పెష ల్ జోనల్ కమిటీ సభ్యురాలిగా ఉంటూ మహిళా విభాగాల్లో 30 ఏళ్లుగా కీలకంగా వ్యవహరించారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు రామచంద్రారెడ్డి అలియాస్ చలపతి భార్య చనిపోవడంతో అరుణక్కను రెండో వివాహం చేసుకున్నారు. ఈ ఏడాది జనవ రిలో ఒడిశా%-%ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో చలప తి మరణించారు. భర్త మరణంతో అరుణ కుంగిపోలేదు. అనేక ఎన్‌కౌంటర్ల నుంచి ఆమె తప్పించుకున్నారు. పోలీసుల నిర్బంధం తీవ్రంగా ఉండడంతో ఇటీవల కాలంలో రంపచోడ వరం అటవీ ప్రాంతాన్ని సేఫ్‌జోన్‌గా మార్చుకుని తలదాచుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆమెకు ఆరుగురు మావోయిస్టులు భద్ర త ఉన్నప్పటికీ ఎన్‌కౌంటర్‌లో బలయ్యారు. ఆమెకు భద్రతగా ఉన్న అంజూ కూడా మృతిచెందారు. ఇక అరుణక్కపై ఏపీలో రూ. 20 లక్షల రివార్డు ఉంది. 2018లో అరకు ఎమ్మెల్యే కిడారి శ్రావణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమలను హత్య చేసిన ఘటనలో అరుణక్క పాల్గొన్నట్లు పోలీసులు కేసు నమోదుచేశారు.

**కొద్ది రోజుల క్రితమే పట్టుకుని..**

నా కుమార్తెను పోలీసులు కొద్ది రోజుల క్రితమే పట్టుకుని బంధించి ఇప్పుడు హతమార్చారు. దీన్ని ప్రభుత్వ హత్యగానే భావిస్తున్నాం. గతంలో నా కుమారుడు ఆజాద్‌ను బూటకపు ఎన్‌కౌంటర్‌లో హత్య చేశారు. దీనిపై న్యాయపోరాటం చేస్తాం .%-% లక్ష్మణరావు, అరుణక్క తండ్రి

**అగ్రనేతగా ఎదిగి.. శాంతి చర్చల్లో పాల్గొని..**

మావోయిస్టు అగ్రనేత, శాంతి చర్చల ప్రతినిధి గాజర్ల రవి అలియాస్ గణేష్, అలియాస్ ఉదయ్ మృతితో ఆయన స్వగ్రామం జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాలలో విషాదఛాయలు అలుముకున్నాయి. రాడిక ల్ స్టూడెంట్ యూనియన్ (ఆర్ఎస్‌యూ) నుంచి అజ్ఞాతవాసంలోకి వెళ్లిన రవి.. దళ సభ్యుడిగా మొదలు పెట్టి కేంద్ర కమిటీ వరకు ఎదిగారు. విద్యార్థి దశనుంచే ఉద్యమాలపై ఆసక్తితో విప్లవాల బాట పట్టారు. 1985%-%86 సంవత్సరంలో వరంగల్‌లోని ఐటీఐలో చదువుతున్న క్రమంలోనే ఉద్యమాలకు ఆకర్షితుడై ఆర్ఎస్‌యూలో పనిచేశారు. తన అన్న గాజర్ల సారయ్య అలియాస్ ఆజాద్ అప్పటికే ఉద్యమంలో క్రియాశీలకంగా ఉండటంతో ఆ ప్రభావం రవిపై పడింది. 1992లో పూర్తిస్థాయిలో ఉద్యమంలోకి వెళ్లారు. 1994%-%98 మధ్య ఏటూరునాగారం దళ సభ్యుడిగా, మహాదేవ పూర్‌లో కమాండర్‌గా పని చేశారు. 1994లో లెంకలగడ్డలో మందుపాతర పేల్చి ఏడుగురు పోలీసులను చంపిన కేసులో నిందితుడిగా ఉన్నారు. 1998లో ఎన్‌టీఎస్‌జెడ్‌సీ సభ్యుడిగా నియమితుల య్యారు. 2000 సంవత్సరంలో ఖమ్మం %-% కరీంనగర్ %-% వరంగల్ (కేకే డబ్ల్యూ) కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 2001లో ఏటూరునాగారం పోలీస్ స్టేషన్‌పై జరిగిన దాడిలో పాల్గొన్నట్టు సమాచారం ఉంది. 2002 సంవత్సరంలో మహాదేవపూర్ కమాండర్‌గా పనిచేస్తున్న స్వరూప అలియాస్ జిలానీ బేగంను వివాహం చేసుకోగా ఆమె ఏవోబీలోని రామగూడలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో చనిపోయింది. 2007లో ఆంధ్ర ఒడిశా బోర్డర్‌కు బదిలీ అయిన రవి.. అక్కడ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం కేంద్ర కమిటీ సభ్యుడిగా కొనసాగుతూనే ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

**శాంతి చర్చల ఎజెండా రూపకల్పనలో కీలకపాత్ర**

గాజర్ల రవి 2004లో శాంతి చర్చల ప్రతినిధిగా వ్యవహరించారు. కాల్పుల విరమణ, శాంతి చర్చల కు మేధావులు జరిపిన సంప్రదింపులకు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ మేరకు చర్చల ప్రతినిధులుగా జనశక్తి పార్టీ నుంచి వెంకటేశ్ అలియాస్ రియాజ్, మావోయిస్టు పార్టీ నుంచి అక్కిరాజు హరగోపాల్ అలియాస్ ఆర్‌కే, గౌతమ్ అలియాస్ సుధాకర్‌లతో పాటు ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి హోదాలో గాజర్ల రవి కూడా పాల్గొన్నారు. శాంతి చర్చల ఎజెండాను తయారు చేయడంలో కీలక పాత్ర పోషించారు. రవి అన్న గాజర్ల సారయ్య అలియాస్ ఆజాద్ (మహారాష్ట్ర రాష్ట్ర కమిటీ సభ్యుడు) 2008 ఏప్రిల్ 2న ములుగు జిల్లా తాడ్వాయి అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందగా, ఆయన తమ్ముడు గాజర్ల అశోక్ అలియాస్ ఐతూ ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఉంటూ అనారోగ్యంతో జనజీవన స్రవంతిలో కలిసిపోయారు.రవి మృతిపై జిల్లా పోలీసులు బుధవారం మధ్యాహ్నం కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని వెలిశాలకు తీసుకువచ్చి గురువారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

# కేసీఆర్ సూచనతోనే బనకచర్ల!: సీఎం రేవంత్

గోదావరి%-%బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుపై బుధవారం సచివాలయంలో రాష్ట్ర ఎంపీలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నికర జలాల వినియోగం పూర్తి కాకముందే మిగులు జలాల లభ్యతను ఎలా తేల్చుతారంటూ బీజేపీ ఎంపీ రఘునందర్‌రావు అడిగిన ప్రశ్నకు సీఎం బదులిస్తూ కేసీఆర్‌పై ఆరోపణలు చేశారు.

**ఆ మినట్స్‌నే గుదిబండగా మార్చాలని ఏపీ చూస్తోంది..**


రాయలసీమకు గోదావరి జలాల తరలింపునకు పెద్దన్నగా సహకరిస్తా అని నాడు కేసీఆర్ హామీ ఇచ్చినట్టు పత్రికల్లో వచ్చిన వార్తలను సీఎం రేవంత్ రెడ్డి చదివి వినిపించారు. దీనిపై బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అభ్యంతరం తెలిపారు. తెలంగాణ ప్రయోజనాల దృష్ట్యా గోదావరి జలాలను శ్రీశైలంకు తరలించి.. నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు తరలించే ఉద్దేశంతో కేసీఆర్ ఆ ప్రతిపాదనలు చేశారని వివరణ ఇచ్చారు. బనకచర్లతో తెలంగాణ నష్టపోకుండా ప్రభుత్వానికి సహకరించడానికే తాము ఈ భేటీకి వచ్చామన్నారు. సీఎం జోక్యం చేసుకుని అపెక్స్ కౌన్సిల్ సమావేశం మినట్స్‌లో ఉన్న అంశాలను మళ్లీ చదివి వినిపిస్తా అని అన్నారు. ‘గోదావరి నీళ్లను శ్రీశైలంలో వేయాలంటే తొలుత సాగర్‌లో వేయాల్సి ఉంటుంది. కానీ బనకచర్ల ప్రాజెక్టు ద్వారా సాగర్‌లో వేయకుండా నీళ్లను నేరుగా తరలించుకుంటామని ఏపీ ప్రతిపాదించింది. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం ఏర్పాటైన అపెక్స్ కౌన్సిల్‌లో ఏపీ, తెలంగాణ సీఎంలు చర్చించిన తీసుకున్న నిర్ణయం ప్రకారమే బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తున్నామని ఏపీ వాదిస్తోంది..’ అని చెప్పారు. దీంతో.. రాజకీయ ఉద్దేశంతో జరుగుతున్న ఈ సమావేశం నుంచి తాము వాకౌట్ చేస్తున్నట్టు వద్దిరాజు ప్రకటించారు. బీజేపీ ఎంపీ డీకే అరుణ నచ్చజెప్పబోగా, ‘పోనీయండి’ అంటూ సీఎం వారించారు. కొన్ని వాస్తవాలు బయటకు వచ్చినందుకు మిత్రుడు కొంత ఇబ్బంది పడ్డట్టు ఉన్నాడని వ్యాఖ్యానించారు. అపెక్స్ కౌన్సిల్ సమావేశం మినట్స్‌నే తెలంగాణకు గుదిబండగా మార్చడానికి ఏపీ ప్రయత్నిస్తోందని అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299, ఏపీకి 512 టీఎంసీల కేటాయింపులను 2015లో నాటి సీఎం కేసీఆర్ అంగీకరించడంతో తెలంగాణకు తీవ్ర నష్టం జరిగిందని విమర్శించారు.

**జూలైలో ప్రధాని, కేంద్ర మంత్రులను కలుస్తాం**

బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవడానికి టెక్నికల్, లీగల్, పొలిటికల్..మూడు మార్గాల్లో ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. గురువారం మళ్లీ కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసి అభ్యంతరం తెలుపుతామని అన్నారు. ముందస్తుగా నిర్ణయించిన కార్యక్రమాల్లో పాల్గొనాల్సి ఉండడంతో ఈ సమావేశానికి రాలేమని కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు సమాచారం ఇచ్చారని, వారిని సైతం సీఆర్ పాటిల్ వద్దకు తీసుకెళ్తామని చెప్పారు. జూలైలో జరిగే పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ప్రధాని మోదీతో పాటు కేంద్ర జలశక్తి, ఆర్థిక, పర్యావరణ శాఖల మంత్రులను కలిసి అభ్యంతరాలు తెలియజేస్తామని వెల్లడించారు. రాజకీయ ప్రయత్నాలు ఫలించకపోతే న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఎంపీ అసదుద్దీన్ సూచించినట్టు జలవివాదాల్లో నిపుణులైన న్యాయవాదులను నియమించుకుంటామని చెప్పారు. పార్టీలకు అతీతంగా బనకచర్ల ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ ఎంపీలందరూ ఈ సమావేశంలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిద్దామని ప్రతిపాదించారు. తెలంగాణ ప్రయోజనాలను పరిక్షించిన తర్వాతే ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరదామన్నారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, సలహదారు ఆదిత్యనాథ్ దాస్‌లు ఎంపీలను సమన్వయం చేస్తారన్నారు. కృష్ణా బేసిన్, గోదావరి బేసిన్ ప్రాజెక్టులపై ఒక డాక్యుమెంట్ తయారు చేసి ఎంపీలందరికీ అందించాలని ఆదిత్యనాథ్‌ను ఆదేశించారు. సీఎం ఎన్నిసార్లు ఢిల్లీకి వెళ్తాడంటూ విమర్శలు చేస్తున్నారని, నిరంతరం వెళ్లి సంప్రదింపులు చేస్తేనే ప్రాజెక్టులకు అనుమతులు వస్తాయని సీఎం అన్నారు. భవిష్యత్తులో సైతం కేంద్రంతో సంబంధాలు కొనసాగిస్తామన్నారు. కాంగ్రెస్ ఎంపీలు రేణుకా చౌదరి, మల్లు రవి, బలరాం నాయక్, సురేష్ షెట్కార్, కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, రఘురాం రెడ్డి, బీజేపీ నుంచి డీకే అరుణ, రఘునందన్ రావు, ఎంఐఎం నుంచి అసదుద్దీన్ ఒవైసీ పాల్గొన్నారు.

# ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరి అమానుషం: ప్రధాని మోడీ

తావు ఇచ్చినట్లే అవుతుందన్నారు. కోటానుకోట్ల మంది భారతీయుల ఉనికి, ఆత్మ, మర్యాదలపై జరిగిన ప్రత్యక్ష దాడి పహల్గాం ఉదంతం అని చెప్పారు. ఉగ్రవాదం నిరోధక చర్యలలో ద్వంద్వ ప్రమాణాలు తగవు. సమన్యాయం పాటించి , తగు చర్యలు తీసుకోవల్సి ఉంటుందని చెప్పారు. తనకు అర్థం కాని విషయం ఒక్కటే ఉగ్రవాద వ్యాప్తికి పాల్పడుతున్న వారిని, ఉగ్రవాద బాధిత పక్షాలను ఒకే తాసులో ఉంచి చూస్తారా? అని ప్రశ్నించారు. ప్రపంచంలో ఇంధన భద్రతపై ప్రధాని మోడీ జి 7 నేతలతో అనుసంధాన ప్రక్రియలో పాల్గొన్నారు. ప్రజాస్వామిక విలువలకు కట్టుబడి ఉండే అన్ని దేశాలకు ఉగ్రవాదం శత్రువు అవుతుంది. మొత్తం మానవాళికి ఇది చేటు కల్గిస్తుందని తెలిపారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అంతా కలిసికట్టుగా వ్యవహరించాల్సి ఉందన్నారు. ఉగ్రవాదాన్ని ఏ రూపంలో , ఏ రీతిలో సమర్థించినా అటువంటి దేశాలపై జవాబుదారి అయ్యేలా చూడాలి, తగు మూల్యం చెల్లించుకుని తీరాల్సిందే అని ప్రధాని స్పష్టం చేశారు. ప్రపంచ శాంతి, సౌభాగ్యానికి ఉగ్రవాదం అణచివేత అత్యవసరం అన్నారు. అయితే ఇప్పుడున్న పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఉగ్రవాద చర్యలకు దిగుతున్న దేశాల పట్ల ఎటువంటి చర్యలు లేకపోవడం దారుణం అన్నారు. మనం ఓ వైపు కొన్ని విషయాలలో మన ప్రాధాన్యతలు, ప్రయోజనాల కోణంలో ఆలోచించుకుని వెంటనే ఆంక్షలకు ఇతరత్రా చర్యలకు దిగుతాం. అయితే ఉగ్రవాదానికి బహిరంగంగా మద్దతు తెలిపే దేశాలపైచర్యలు ఉండవు. పైగా వాటికి నజరానాలు అందిస్తుంటారని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ప్రధాని పలు ప్రశ్నలు లేవనెత్తారు. నజంగానే మనకు ఉగ్రవాద అణచివేత చర్యల పట్ల చిత్తశుద్ధితో ఉన్నామార్థు ఉగ్రవాదం పిడుగు మన నెత్తిపై పడితే కానీ దీని గురించి అందరికి అర్థం కాదా? అని ప్రశ్నించారు. ఉగ్రవాదం అణచివేత చర్యల్లో బాధిత పక్షాలకు సరైన న్యాయం జరుగుతోందార్థు ఉగ్రవాదం అణచివేతలో ప్రపంచ స్థాయి సంస్థలు, వ్యవస్థలు సరైన విధంగా పనిచేస్తున్నాయా? విశ్వసనీయత అంటూ ఉందా? అని నిలదీశారు. ఇక్కడి చర్చనీయాంశం అయిన ఇంధన భద్రత గురించి ఆయన మాట్లాడారు. భవిష్య తరాలకు ఇంధన భద్రత కల్పించడం అనేది అత్యంత కీలకమైన సవాలు అన్నారు.



# అజెండా 5ను ఎందుకు దాచారు?

**::: మాజీ మంత్రి హరీష్‌రావు**

హైదరాబాద్: రైతు భరోసా ఇచ్చి రైతులకు అండగా నిలబడతామన్న సిఎం రేవంత్‌రెడ్డి ఆ మా ట ప్రకారం రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నారు. వానాకాలం వ్యవసాయ సీజన్ ప్రారంభం అయ్యే నా టికి ఈ పథకాన్ని అమలు చేయడం ప్రారంభించారు. దీనిలో భాగంగా ఈ నెల 16 సోమవారం రెండు ఎకరాల వరకు వ్యవసాయ భూమి ఉన్న రైతులందరి ఖాతాల్లోకి ఎకరానికి రూ.6 వే ల చొప్పున నిధులను ప్రభుత్వం జమ చేసింది. కాగా మంగళవారం మూడు ఎకరాల వరకు ఉన్న రైతులందరి ఖా తాల్లో ఎకరానికి రూ.6 వేల చొప్పున రూ.1,551.89 కోట్లను జమ చేసే వి ధంగా నిధులను విడుదల చేశామని మంత్రి తుమ్మల తెలిపారు. మూడు ఎకరాలు ఉన్న 10.45 లక్షల మంది రైతులకు సంబంధించిన 25.86 లక్ష ల ఎకరాలకు గాను రైతు భరోసా కిం ద ఈ నిధులను విడుదల చేసినట్లు మంత్రి స్పష్టం చేశారు. ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన అర్హులై న రైతులందరికి రైతు భరోసా అందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

# జర్నలిస్టు సురేష్ మరణం ఉప్పల్ ప్రజలకు ప్రెస్‌క్లబ్‌కు తీరని లోటు

**:- ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి**

**సంస్మరణ సభకు తరలివచ్చిన నాయకులు...ఉప్పల్ జర్నలిస్టు సురేష్ సేవలను కొనియాడిన నాయకులు.**

**జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కృషి చేయాలి...ఉప్పల్ ఎమ్మెల్యే బిఎల్ఆర్, నాయకుడు రాగిడి**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన జర్నలిస్టు మాదిరాజు సురేష్ సంస్మరణ సభకు పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు హాజరయ్యారు. బుధవారం ఉప్పల్ ప్రెస్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో కేకేఆర్ గార్డెన్ లో నిర్వహించిన సంస్మరణ సభకు ప్రముఖులు హాజరై జర్నలిస్టుగా సురేష్ చేసిన సేవలను పలువురు నాయకులు కొనియాడారు. ఉప్పల్ ప్రాంతంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సురేష్ చేసిన సేవలను అభినందించారు. నాయకులు మాట్లాడుతూ సురేష్ తో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని ఆయన కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు.

ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరితో కలిసిమెలిసి ఉండే జర్నలిస్టు సురేష్ మృతిని ఎవరు జీర్ణించుకోలేక పోతున్నారని , ఉప్పల్ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి సురేష్ చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు.




జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వము కృషి చేయాలని, ప్రభుత్వంలోని పెద్దలతో చర్చించి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని,ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్ట్ సురేష్ ఎంతో చురుకుగా ఉండేవాడని కొనియాడారు. మల్కాజ్గిరి పార్లమెంటు బిఆర్ఎస్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడుతూనే దుర్భరమైన ఆర్థిక పరిస్థితుల్లో తమ జీవనాన్ని నెట్టుకు రావడం బాధ కలిగిస్తుందన్నారు. జర్నలిస్టులకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని యావత్ సమాజం కూడా అండగా నిలవాలని కోరారు. జర్నలిస్టు సురేష్ కుటుంబానికి రూ.1 లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఉప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ జర్నలిస్టులు నిస్వార్థంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడతారని పేర్కొన్నారు. అంతకుముందు టిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సాయి జన్ శేఖర్, గంధం నాగేశ్వరరావు లు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు నాయకులకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషిని అభినందించారు. జర్నలిస్టులకు అండగా ఉండాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని వారు గుర్తు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, అధికారులు సురేష్ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సంస్మరణ సభకు సురేష్ సతీమణి, కూతురు తో పాటు కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ సంస్మరణ సభలో పాల్గొన్న వారిలో ఉప్పల్ గ్రామ ప్రముఖుడు బండి నరసింహారెడ్డి,బి ఆర్ ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, మేకల దయాసాగర్ రెడ్డి,సాయి జన్ శేకర్, మేకల మధుసూదన్ రెడ్డి, గుడి మధుసూదన్ రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, అన్య బాలకృష్ణ, ఏ. మోహన్ రెడ్డి, పిల్లి నాగరాజు, కొండల్ రెడ్డి, పల్లె నర్సింగరావు, పిట్టల నరేష్, ఈరెల్లి రవీందర్ రెడ్డి, కే జగన్, సుఖ కిరణ్ , నిరంజన్ , పంగ మహేందర్ రెడ్డి, తెలంగాణ సంపత్, సుధాకర్ శెట్టి, చర్ల సుధాకర్ రెడ్డి, వైఎస్ఆర్ టిపి నాయకురాలు కల్పనా గాయత్రి, నాయకులు ఎర్రం శ్రీనివాస్, సిపిఎం నాయకురాలు వినోద, ఊర్మిళ లు పాల్గొన్నారు. అదేవిధంగా ఈ సమావేశంలో ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, ఉప్పల్ తహసిల్దార్ వాణిరెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ సునీల్, ఇతర మండల రెవెన్యూ సిబ్బంది, ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ జూన్ 18(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ నియోజకవర్గానికి చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు మర్యాదపూర్వకంగా కలిశారు వారు సానుకూలంగా స్పందించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గౌరవనీయులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు..అదేవిధంగా ఈనెల 28వ తేదీన దుండిగల్ గ్రామంలో మిద్దమైసమ్మ మహిళా సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించబోయే శ్రీశ్రీశ్రీ మిద్దమైసమ్మ దేవాలయ కుమ్మర్ల బోనాల జాతర మహోత్సవ కార్యక్రమ పోస్టర్ ను ఆలయ సంఘం ప్రెసిడెంట్ కుమ్మరి లక్ష్మి ఆధ్వర్యంలో పోస్టర్ ను ఆవిష్కరించారు



## మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్‌కు శుభాకాంక్షల వెల్లువ

కుత్బుల్లాపూర్ జూన్ 18(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నిన్న జరిగిన పుట్టినరోజు వేడుకల సందర్భంగా తన నివాసం వద్దకు నియోజకవర్గం ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు..అనంతరం జన హృదయనేత కూన శ్రీశైలం గౌడ్ శాలువాలు, పుష్పగుచ్చలతో శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గం ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు..



## కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో దమ్మని శ్రావణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

కుత్బుల్లాపూర్ జూన్ 18(వాయిస్ టుడే): మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షులు దమ్మని శ్రావణ్ కుమార్ ముదిరాజ్ జన్మ దిన వేడుకల్లో పాల్గొని శ్వాల్వాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు, మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్ చొరవతో మదీనాగూడ ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ


### బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్



శేరిలింగంపల్లి,జూన్ 18(వాయిస్ టుడే): ఇటీవల కురిసిన భారీ వర్షం కారణంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మదీనాగూడ ప్రభుత్వ పాఠశాలలో వరద నీరు చేరడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ స్థానిక నాయకులతో కలసి పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు సహా ఉపాధ్యాయుల గోడును గమనించిన మహేష్ యాదవ్ వెంటనే విషయాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్ తో పాటు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వరరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనితో పూర్వాపరాలు తెలుసుకున్న వారు సానుకూలంగా స్పందించి వారి లెటర్ హెడ్ ద్వారా రంగారెడ్డి జిల్లా డిఈఓ గారికి సమస్యలను వివరించి పాత పాఠశాలను తొలగించి ఒక్క సాఫ్ట్ వెర్ కంపెనీ వర్తుస కార్పొరేషన్ ద్వారా నూతన భావన, తరగతి గదులను పునర్నిర్మాణం చేసి ఆలాగే అప్ గ్రేడింగ్ 10వ తరగతి వరకు పెంచడంతో పేద మధ్య తరగతి ప్రజలకు లబ్ది జరుగుతుందని డిఈఓ లెటర్ ద్వారా వివరించడంతో వారు వెంటనే స్పందించి పాఠశాల పునర్నిర్మాణం కోసం విద్యాశాఖ అధికారి పూర్ణచంద్రరావు చేతుల మీదగా ఎన్ఓసి పర్మిషన్ లెటర్ ను బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రమణయ్య,సురేష్ కురుమ, సత్యనారాయణ,కుమార్,శివ ముదిరాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## చందా నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో యువకుని దారుణ హత్య

శేరిలింగంపల్లి, జూన్ 18 (వాయిస్ టుడే): చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగంపల్లిలో యువకుడి దారుణ హత్యకు గురైన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. యస్ఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా సిరిగిరి పేట్ కు చెందిన మాసన్పల్లి రామచందర్, పసుపు అమరేష్ లు వారం రోజుల క్రితం నగరానికి వలస వచ్చారు. రామచందర్ కూలీ పనులకు వెళ్తుండగా అమరేష్ ర్యాపిడో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. కాగా వీరు రోజంతా పనిచేసుకొని లింగంపల్లి రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న ఫుట్ పాత్ పై నిద్రిస్తున్నారు. 17 వ తేదీ మంగళవారం కూడా యదావిధిగా పనిచేసుకొని రాత్రి 8 గం లకు లింగంపల్లి అండర్ పాస్ బ్రిడ్జి వద్ద ఉన్న కల్లు కంపౌడ్ లో కళ్ళు తాగడానికి వెళ్లారు. ఈ క్రమంలో కల్లు సేవిస్తుండగా ఒక మహిళ వచ్చి మా ఆడమనిషిని బండి మీద ఎక్కించుకు వెళ్తవా అని అమరేష్ ను గల్లపట్టి కొడుతూ దూర్భాషలాడింది . దీంతో పాటు వీడియో కాల్ లో ఫోన్ చేసి మరో



ఇద్దరిని అక్కడికి రప్పించింది. దీంతో వచ్చిన ఇద్దరు వ్యక్తులు కూడా అమరేష్ ను విచక్షణారహితంగా కొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు. కాగా అమరేష్ మృతికి ఓ మహిళనే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది..కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న చందానగర్ పోలీసులు.



## మాగంటి గోపీనాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు

జూబ్లీహిల్స్ 18 జూన్ (వాయిస్ టుడే) మాగంటి గోపీనాథ్ అమర్ హై అంటూ వారి చిత్రపటానికి నివాళులు అర్పించిన ఫాతిమా నగర్ ఫేస్ 2 అధ్యక్షుడు షేక్ అబ్దుల్ గని.. ఈ కార్యక్రమంలో హెచ్ఎఫ్ నగర్ ఫేస్ టు కమిటీ సభ్యులు మాగంటి గోపీనాథ్ చిత్రపటానికి పూలమాలలు వేశారు .. ఈ కార్యక్రమంలో మెహమ్మద్ రాఉఫ్. మమ్మద్ మౌలానా. మహమ్మద్ ఫెరోజ్ మహమ్మద్ మూఈస్. షేక్ కరీం మహమ్మద్ మరియు కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.




## మాగంటి గోపీనాథ్ అమర్ హై అంటూ వినాదాలు

జూబ్లీహిల్స్ 18 జూన్ (వాయిస్ టుడే) జూబ్లీహిల్స్ శాసనసభ్యులు శ్రీ మాగంటి గోపీనాథ్ దశదినకర్మ కార్యక్రమం లో హాజరైన ప్రముఖులు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి..పువ్వాడ అజయ్ కుమార్,మాజీ స్పీకర్ మధుసూదనా చారి,దాసోజీ శ్రవణ్,మరియు కాంగ్రెస్ నాంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఫిరోజ్ ఖాన్ కార్యకర్తలు కార్పొరేటర్లు దేదీప్య రావు రాజ్ కుమార్ పటేల్.. నాయకులు అభిమానులు మాగంటి గోపీనాథ్ చిత్రపటానికి పూలమాలలు నివాళులు అర్పించారు.



## మాగంటి గోపీనాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సాయిబాబా నగర్ వాసులు

జూబ్లీహిల్స్ 18 జూన్ (వాయిస్ టుడే ) బోరబండ సాయిబాబా నగర్ కాలనీ కమిటీ నుండి శ్రీ మాగంటి గోపీనాథ్ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . కాలనీ అధ్యక్షులు. ఎం రమేష్ నాయక్ సెక్రెటరీ పెద్దిరాజు చైర్మన్ మధు పెద్దలు రవీందర్ వైస్ ప్రెసిడెంట్ కె రాములు వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర రావు పురుషము కే ప్రసాద్ శోభన్ బాబు నవీన్ నాయక్ యాదగిరి మోహన్ శ్రీనివాస్ రెడ్డి మరియు పెద్దగా అందరి సమక్షంలో శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ జూన్ 18(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మంజూరు చేయించిన రూ.2,99,500/- సిఎం రిలీఫ్ ఫండ్ సంబంధిత 8 చెక్కులను లబ్ధిదారులు అందజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ విష్ణు వర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు మాదాస్ నవీన్, రంజిత్ రెడ్డి, బాలకృష్ణ, అశోక్, ప్రవీణ్ నాయక్, కుంట్ల నందు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మీటింగ్‌లో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్, కార్పొరేటర్ రావుల శేషగిరి

కుత్బుల్లాపూర్ జూన్ 18(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి బోయిన్పల్లి ఇంపీరియర్ గార్డెన్లో భారతీయ జనతా పార్టీ మీటింగ్ లో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొనడం జరిగింది.



వాయిస్ టుడే

హైదరాబాద్
గురువారం, 19 జూన్ 2025

## చార్టెడ్ అకౌంటెంట్ ఆత్మహత్య

### గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన

శేరిలింగంపల్లి,జూన్ 18 (వాయిస్ టుడే): గచ్చిబౌలి లో ఓ చార్టెడ్ అకౌంటెంట్ ఆత్మహత్య చేసుకున్న ఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజరాజేశ్వరి కాలనీ లోని ఓ సర్వీస్ అపార్ట్మెంట్లో సురేష్ రెడ్డి(28) నివాసం ఉంటున్నాడు. కాగా గతకొంత కాలంగా సురేష్ రెడ్డి వృత్తి రీత్యా ఒత్తిడికి గురవుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ క్రమంలో బుధవారం ఉదయం ఒత్తిడి తట్టుకోలేక ముఖానికి ప్లాస్టిక్ కవర్ చుట్టుకొని హీలియం గ్యాస్ పెట్టుకుని ఆత్మహత్యకు పాల్పడ్డట్టు తెలుస్తోంది. ఆత్మహత్యకు గల కారణంపై సూసైడ్ నోట్ లభ్యమైనట్లు తెలిసింది. అయితే మణికొండ లోని ఓ కంపెనీ లో సురేష్ రెడ్డి(28)చార్టెడ్ అకౌంటెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు.మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్ కు తరలించారు. గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.




## మీడియా అకాడమి నుంచి ఆర్థిక సహాయం

### టి యు డబ్ల్యూ జే రాష్ట్ర నాయకులు వెంకటరెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీద బాలరాజు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఆకస్మికంగా మృతి చెందిన ప్రజా దర్బార్ పత్రిక రిపోర్టర్ మాదిరాజు సురేష్ జ్ఞాపకార్థం ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కేకేఆర్ గార్డెన్ లో నిర్వహించిన సంస్మరణ సభలో జర్నలిస్టులు నివాళులర్పించారు.

టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మోత వెంకట్రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజ్, కార్యదర్శి దొంతుల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ సురేష్ కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వ మీడియా అకాడమీ నుంచి రావాల్సిన ఆర్థిక సహాయాన్ని సాధ్యమైనంత త్వరలో వచ్చే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా అతని కుటుంబానికి మీడియా అకాడ నుంచి ప్రతినెల రూ 3000 పెన్షన్ అందుతుందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం, ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానాన్ని రూపొందించాలని సూచించారు. జర్నలిస్టు సురేష్ పనిచేసిన ప్రజా దర్బార్ పత్రిక యాజమాన్యం, ఎడిటర్ బొంగులూరి వేణుగోపాల్ శర్మ తన సంస్థ నుంచి రూ. 50 వేల ఆర్థిక సహాయాన్ని సురేష్ కుటుంబానికి అందజేశారు. జర్నలిస్టు సురేష్ సంస్మరణ సభ ను విజయవంతం చేయడంలో కృషిచేసిన ఉప్పల్ ప్రెస్ క్లబ్ సభ్యులందరినీ టీయూడబ్ల్యూజే నాయకులు అభినందించారు.



## రేణుక ఎల్లమ్మ తల్లి జాతరకు హాజరైన రాజ్ కుమార్ రెడ్డి

### డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో ఘన స్వాగతం

నారాయణపేట,వాయిస్ టుడే: నారాయణపేట జిల్లా మరికల్ మండలం తీలేరు గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతరకు ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులతో కలిసి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్వాహకులు డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం రాజ్ కుమార్ రెడ్డిని శాలువలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు, గ్రామస్తులతో పాటు ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, హన్మంతు ముదిరాజ్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, నందుకుమార్, వై.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## యువతి ప్రాణం కాపాడిన మియాపూర్ పోలీసులు..

### కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు




శేరిలింగంపల్లి,జూన్ 18(వాయిస్ టుడే): ఇంటి నుంచి బయటికి వచ్చి అనారోగ్య సమస్యలు,మానసిక ఆందోళనతో ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించిన ఓ మహిళ విషయంలో మియాపూర్ పోలీసులు సకాలంలో స్పందించడం తో ప్రాణాపాయం తప్పింది. సికింద్రాబాద్ కు చెందిన మహిళకు ముగ్గురు పిల్లలు. ఆమె జూబ్లీహిల్స్ లోని ఓ ఇంట్లో కేర్ టేకర్ గా పని చేస్తుంది.అయితే గత కొంతకాలంగా తీవ్రమైన తలనొప్పి తో పాటు ఇతర అనారోగ్య సమస్యలతో మానసికంగా కృంగిపోయింది.ఈ నేపథ్యంలోనే బుధవారం మియాపూర్ ప్రాంతంలోని చర్చికి ప్రార్థన నిమిత్తం వచ్చింది. ప్రార్థనల అనంతరం ఆమె హాఫీజ్ పేట రైల్వే స్టేషన్ ప్రాంతానికి వెళ్లి తన కుటుంబ సభ్యులకు ఫోన్ చేసింది. ఒకసారి తన పిల్లలను చూపించాలని తాను ఆత్మహత్య చేసుకుంటానని వారికి చెప్పడంతో కంగారుపడిన కుటుంబ సభ్యులు 100కు ఫోన్ చేశారు. అయితే కంట్రోల్ రూమ్ నుంచి సమాచారం అందుకున్న సిఐ క్రాంతి కుమార్ మియాపూర్ పాట్రోల్ వన్ మొబైల్ లో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ రుషేర్వరావు మరియు ఎస్పిఓ రాజేశ్వర్రెడ్డి లను తక్షణం అప్రమత్తం చేయడంతో ఆమె కాల్ సిగ్నల్స్ ఆధారంగా హాఫీజ్ పేట రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే ట్రాక్ వద్ద ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వాటి వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ కు చేరుకుని పోలీసులు తక్షణం స్పందించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు.తమ బిడ్డను కాపాడిన పోలీసులకు ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలియజేశారు. అయితే సదరు మహిళకు సిఐ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి పిల్లల భవిష్యత్ దృష్టిలో ఉంచుకొని ఇటువంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని సూచించారు. దీంతో ఆమె తన నిర్ణయాన్ని మార్చుకొని తల్లిదండ్రులతో ఇంటికి వెళ్లారు. తక్షణం స్పందించి మహిళ ప్రాణాలు కాపాడిన పోలీస్ స్టాఫ్ ను సిఐ క్రాంతి కుమార్ అభినందించారు.





## జే ఎస్ ఆర్ ఈ వెహికల్ కస్టమర్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ భగాయత్ ఐశ్వర్య ఎన్ క్లేవ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జే ఎస్ ఆర్ ఈ వెహికల్,కస్టమర్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ జెఎస్ఆర్ ఇవి వెహికల్స్ యాజమాన్యానికి వారు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి వ్యాపారాలను వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేనేజింగ్ డైరెక్టర్లు నకిరేకంటి సైదులు, బొయ్య కిరణ్ కుమార్ గౌడ్, నక్కరాజు లు మాట్లాడుతూ ఈ వాహనాలు ప్రారంభపు ధర 57 వేల నుండి 1,40,000 వరకు ఉంటుందని, లియాన్ బ్యాటరీలతో నడిచే ఈ వాహనాలు మంచి హంగులతో నాణ్యతతో ఉండి మా వద్ద సరసమైన ధరలకే లభిస్తుందని, వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, జె ఎస్ ఆర్, ఇవి వెహికల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహాలక్ష్మి జువెలర్స్ ప్రారంభించిన టిపిసిసి మహమ్మద్ అజారుద్దీన్

జూబ్లీహిల్స్ 18 జూన్ (వాయిస్ టుడే) రహేమత్ నగర్ డివిజన్ శ్రీరామ్ నగర్ లోని మహాలక్ష్మి జూలర్స్ ప్రారంభోత్సవానికి వచ్చిన టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అజర్ ఉద్దీన్.. వారు మాట్లాడుతూ రాబోయే ఉప ఎన్నికలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్లే గా తనే స్వయంగా బరిలో నిలబడతారని మీడియా ద్వారా తెలిపారు.. కార్యక్రమంలో రహేమత్ నగర్ కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి.. తెలంగాణ టిపిసిసి జనరల్ సెక్రెటరీ అసద్ ఉద్దీన్.. టిపిసిసి మెంబర్ సయ్యద్ హుస్సేన్.కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.. రాజు రామ్ కుమావత్ అజరుద్దీన్ సన్మానించి వారికి కృతజ్ఞతలు తెలిపారు..

## జూబ్లీహిల్స్ బరిలో నేనే ఉన్నా: మహ్మద్ అజారుద్దీన్



జూబ్లీహిల్స్ 18 జూన్ (వాయిస్ టుడే): జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యం అయింది. ఈ నేపథ్యంలో అధికార పార్టీ నుంచి ఎవరు పోటీ చేస్తారని అంశంపై పార్టీలోను, నియోజకవర్గంలోనూ పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్నాయి. నియోజకవర్గంలో ఏ నలుగురిని కదిలించినా కూడా ఇదే అంశంపై అందరూ మాట్లాడుకుంటున్నారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యుడు మహమ్మద్ అజారుద్దీన్ ఆయన నివాసం వద్ద విలేకరులతో మాట్లాడారు. తాను కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీలో ఉన్నట్లు స్పష్టం చేశారు. తనకు గత అసెంబ్లీ ఎన్నికల్లో చివరి క్షణంలో టికెట్ ఇచ్చినప్పటికీ ఆఖరి వరకు పోరాడానని తక్కువ ఓట్లతో ఓడిపోవడం జరిగిందని అన్నారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో సగం సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల కంటే జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో అత్యధిక ఓట్లు కాంగ్రెస్ పార్టీకి వచ్చేలా తాను పనిచేశానని అన్నారు. తమ పార్టీలోనే ఉన్న కొంతమంది వ్యక్తులు కావాలని కొన్ని పత్రికల్లో, మీడియా మాధ్యమాల్లో, వెబ్ సైట్ల లో తప్పుడు వార్తలు రాయిస్తున్నారని,



తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్‌లో బుధవారం రోజు డాక్టర్ వివేక్ వెంకటస్వామి..కార్మిక శాఖ మైనింగ్,ఎంప్లాయ్మెంట్ శాఖల మంత్రిగా నూతనంగా భాద్యతలు స్వీకరించిన మంత్రి వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి, శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేస్తున్న ప్రముఖ మెజీషియన్ అంతర్జాతీయ జాతీయ అవార్డు గ్రహీత, సెన్సార్ బోర్డు మెంబర్ సామల వేణు దృశ్యం.

- ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

## కొత్తపల్లి సుధాకర్‌కు ఓయూ డాక్టరేట్...



సికింద్రాబాద్, జూన్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రిపరేషన్ అండ్ కరెక్టరైజేషన్ ఆఫ్ పాలిథిలిన్ ఆక్సైడ్ మ్యాట్రిక్స్ బేసుడు నానో కాంపోజైట్స్ అనే అంశంపై, ప్రొఫెసర్ సి.హెచ్. శ్రీనివాస్ పర్యవేక్షణలో పరిశోధన చేసి, గ్రంథం సమర్పించినందుకు గాను ఉస్మానియా యూనివర్సిటీ భౌతిక శాస్త్రం విభాగం కొత్తపల్లి సుధాకర్ కు డాక్టరేట్ ప్రధానం చేసింది. ఈ సందర్భంగా ఫిజిక్స్ విభాగం అధిపతి, అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు అందరూ అభినందనలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే 42% బిసి రిజర్వేషన్ చట్టం అమలు చేయాలి

### యుద్ధ కార్యాచరణ చర్యలు చేపట్టాలి...

### రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య...

హైదరాబాద్:, జూన్ 18 (వాయిస్ టూ డే) స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే 42% బిసి రిజర్వేషన్ చట్టం అమలు చేయాలనీ, బీసీ రిజర్వేషన్ల హామీ అమలు కై యుద్ధ కార్యాచరణ చర్యలు చేపట్టాలని రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్ల కై ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో మహాదీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జాతీయ కార్యదర్శి నారాయణ, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, మాజీ ఎంపీ వి హనుమంతరావు, సీనియర్ అడ్వకేట్ జక్కుల వంశీకృష్ణ, ఎర్ర సత్యనారాయణ, కోలా జనార్ధన్ లు హాజరై పూర్తి మద్దతు తెలుపుతూ మాట్లాడారు. తూతూ మంత్రంగా బీసీల రిజర్వేషన్లను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టి కాలయాపన ఆలయాపన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. బీసీల రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఉన్న కేంద్రంపై నెట్టి కాలయాపన చేయడం



ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అసెంబ్లీలో బిల్లు పాస్ చేయడం కాదు, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు, విద్య, ఉపాధి రంగాలలో రిజర్వేషన్ల అమలుకై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణ కార్యాచరణ చేపట్టాలన్నారు. గత 18 నెలలుగా హామీ అమల్లో అసాధారణ జాప్యం చేసిన రాష్ట్ర ప్రభుత్వం, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. రాజకీయ లబ్ధి కోణంలో కాకుండా సుదీర్ఘ కాల బీసీల ప్రధాన డిమాండ్ పై అవసరమైన చర్యలు చేపట్టి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తమ హామీ అమలుకై జీవో ఇచ్చి స్థానిక ఎన్నికలు పోదామని ప్రయత్నించినా, రిజర్వేషన్ల పెంపు లేకుండా పాత పద్ధతిలో ఎన్నికలకు పోదామని ప్రయత్నించిన రాష్ట్రం రావణకాష్టంగా మారుతుందని హెచ్చరించారు. 1986లో నాటి ఎన్టీఆర్ ప్రభుత్వం జీవో ద్వారా 44 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలకు విద్యా, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు ఇచ్చినా, కోర్టులు కొట్టివేసిన ఉదంతాన్ని ఆయన గుర్తు చేశారు. శాసనసభలో బిల్లు ఆమోదం చేసి ప్రార్లమెంటుకు నివేదించి చట్టం చేసినప్పుడే 42 శాతం అమలు అవుతాయని అన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి న్యాయబద్ధతతో కూడిన చట్టం చేయించి తమ నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని బీసీ సంఘాల నేతలు అఖిలపక్ష నాయకులు బీసీలు 42 శాతం రిజర్వేషన్లపై గట్టిగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు.

# ఉద్యోగ సిబ్బంది కృషితోనే సౌత్ సెంట్రల్ రైల్వేకు దేశంలో గుర్తింపు

## దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్






సికింద్రాబాద్, జూన్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉద్యోగ సిబ్బంది నిరంతరంగా అంకిత భావంతో చేసిన కృషితోనే దక్షిణ మధ్య రైల్వే జోన్ కు దేశంలోనే నాలుగవ స్థానం దక్కిందని సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ అన్నారు. సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు వ్యక్తిగత పనులకన్నా ఉద్యోగుల సంక్షేమం కొరకు ఎక్కువగా పని చేస్తారని కార్మికుల కోసం పని చేసే చరిత్ర ఉన్నది కాబట్టే మజ్దూర్ యూనియన్ ను కార్మికులు మొదటి స్థానంలో గెలిపించారని సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ అన్నారు . బుధవారం సికింద్రాబాద్ లోని ఎస్సీఆర్ఎమ్యూ కార్యాలయంలో జరిగిన సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ..నిజాయితీతో నిరంతరం పని చేసే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ శంకర్ రావు తనకు ఆదర్శం అని అన్నారు. ఉద్యోగుల పని తీరుతోనే ఇండియన్ రైల్వేలో సికింద్రాబాద్ జోన్ కు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని అన్నారు.మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ పదవి విరమణ సందర్భంగా అభినందన సత్కార సభ జోనల్ వ్యాప్తంగా తరలి వచ్చి జనరల్ మేనేజర్ తో తమకు ఉన్న అనుబంధాన్ని నెమరేసుకున్న మజ్దూర్ యూనియన్ నాయకులు మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ కేంద్ర కార్యాలయ లో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ పదవి విరమణ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జోనల్ అధ్యక్షులు కాల్వ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ను ఘనంగా పూలమాల బొకేలతో సత్కరించారు. మజ్దూర్ యూనియన్ జోనల్ జనరల్ సెక్రెటరీ కామ్రేడ్ డాక్టర్ శంకర్ రావు మాట్లాడుతూ అరుణ్ కుమార్ జైన్ సేవలు మరువలేనివి అని అన్నారు ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేశారని అన్నారు. ఇండియన్ రైల్వే సికింద్రాబాద్ జోన్ అగ్రగామిగా నిలిపారని అన్నారు. రైల్వే ఉద్యోగుల సౌకర్యార్థం స్పెషల్ వార్డుల ఏర్పాటు, క్యాతలిక్ ల్యాబులు, 20 గెస్ట్ రూముల నిర్మాణం చేపట్టారని అన్నారు సికింద్రాబాద్ జోన్ లో సుమారు 15 వేలకు పైగా నూతన ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత అరుణ్ కుమార్ జైన్ కు దక్కిందన్నారు. తిరుపతి లో కల్యాణ మండపం ఏర్పాటు నిధులు మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జనరల్ మేనేజర్ నీరాజ్ అగర్వాల్, జనరల్ మేనేజర్ సెక్రెటరీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ఎలక్ట్రీకల్ ఇంజినీర్ బ్రీజ్ మోహన్ మీనా, ప్రిన్సిపాల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ నిర్మల రాజారామ్, ప్రిన్సిపాల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ ఆరోమా ఠాగూర్, ప్రిన్సిపాల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ సిద్దార్థ,మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మురళీధర్, అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ ఉదయభాస్కర్, రామకృష్ణ, భారతే, శ్రీనివాస్ రెడ్డి జోనల్ కోశాధికారి సరోజినీ రెడ్డి సికింద్రాబాద్ డివిజనల్ సెక్రెటరీ రవీందర్, హైదరాబాద్ డివిజనల్ కృష్ణ, విజయవాడ డివిజనల్ సెక్రెటరీ లీలా, వర్క్ షాపు డివిజనల్ సెక్రెటరీ బుచ్చి రెడ్డి, నాందేడ్ డివిజనల్ సెక్రెటరీ మాణికుమార్, ఈడీబీ డివిజనల్ సెక్రెటరీ సంజీవయ్య సిసియాస్ ప్రెసిడెంట్ చిలుకు స్వామి వైస్ ప్రెసిడెంట్ రాంమ్మోహన్ లతో పాటు పలువురు మజ్దూర్ యూనియన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో అభివృద్ధి కార్యక్రమాలను అధికారులతో సమీక్ష సమావేశం

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, జూన్ 18(వాయిస్ టుడే) కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కెపిహెచ్బి డివిజన్ లోని పలు అభివృద్ధి బుధవారం కార్యక్రమాలను పరిశీలించి అధికారులతో సమీక్షించారు.. ముందుగా ఐదో ఫేస్ వద్ద మరియు మలేషియన్ టౌన్షిప్ ప్రాంతంలో డ్రైనేజ్ సమస్యను ప్రజలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకురాగా ఇరుపక్షాల వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని ఏమైనా ఇబ్బందు ఉన్న ఎడల నన్ను సంప్రదించాలని తగిన నిధులు కేటాయిస్తామని పనులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు.. అనంతరం గత రెండేళ్ల క్రితం 100 పడకల ఆసుపత్రి కొరకు శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని పరిశీలించి నిధులు మంజూరైనా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే ఆసుపత్రి నిర్మించడం లో జాప్యం వహిస్తున్నారని నిరుపేదలకు ఉపయోగపడే విధంగా ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఆనాటి మంత్రి హరీష్ రావు చేతుల మీదగా ఇక్కడ శంకుస్థాపన చేసుకున్నామని, కానీ నేటికీ ఒక్క అంగుళం కూడా పని మొదలు పెట్టలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రమ్య గ్రౌండ్ వద్ద పాఠశాల పనులను పర్యవేక్షించారు.. నిరుపేదలకు ఉపయోగపడే పనులు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అలసత్వానికి ఉదాహరణే ఈ పాఠశాల నిర్మాణ జాప్యం అని ఆవేదన వ్యక్తం చేశారు.. హౌసింగ్ బోర్డ్ నుంచి ఎటువంటి అభ్యంతరం లేకపోయినా పనులు చేపట్టడానికి.. ప్రభుత్వం, కలెక్టర్ ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారని ..దయచేసి ప్రజలకు ఉపయోగపడే పనులు చేయండని వేడుకున్నారు.. అనంతరం వార్డ్ ఆఫీసు నందు నిర్వహించిన అసోసియేషన్ సభ్యులు మరియు అధికారుల సమీక్ష సమావేశంలో అసోసియేషన్ సభ్యులు అందించిన వినతి పత్రాలను స్వీకరించి ఎక్కడికక్కడ ప్రజలకు ఇబ్బంది లేకుండా సమస్యలు పరిష్కరించాలని అలాగే ఇప్పటికే కేపీహెచ్బీబి డివిజన్లో అనేక పార్కులు నిర్మించుకున్నామని కొన్ని నిర్వహణ లోపం వల్ల ఓపెన్ జిమ్ములు, చిన్నపిల్లలు ఆడుకునే పరికరాలు దెబ్బతిన్నాయని అవి ఎందుకు ప్రత్యక్షంగా వెళ్లి పరిశీలించారు. దయచేసి వాటిని కాపాడండని అధికారులకు సూచించారు.

## గడ్డం వివేక్ రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలి

### రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఉనుకొండ శ్రీధర్ పటేల్



కూకట్‌పల్లి, జూన్ 18 (వాయిస్ టుడే): డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీలో రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, కూకట్ పల్లి డివిజన్ ఏరియా కమిటీ మెంబర్ శ్రీధర్ పటేల్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర మైన్స్, కార్మిక శాఖ మంత్రి గా బాధ్యతలు స్వీకరించిన గడ్డం వివేక్ వెంకట స్వామి కి ఆయన కార్యాలయంలో ఉనుకొండ శ్రీధర్ పటేల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రిగా పదవి బాధ్యతలు తీసుకున్న వెంకటస్వామి కి శుభాకాంక్షలు తెలియజేస్తూ నా దృష్టికి వచ్చిన కార్మికుల సమస్యల పట్ల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, మంత్రి దృష్టికి తీసుకెళ్లి వారి యొక్క సమస్యలను పరిష్కరించే బాధ్యతను తీసుకుంటానని అన్నారు.

## ఐడిఎల్ చెరువు రుద్ర చండి హోమం పూర్ణాహుతిలో తెలంగాణ మున్నూరు కాపు మహాసభ అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్ రావు



కూకట్ పల్లి, జూన్ 18(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఐడిఎల్ రంగధముని చెరువు వద్ద రుద్ర చండి హోమం పూర్ణాహుతి సందర్భంగా రంగాధముని ఉన్న ( పాప గుడి ) శ్రీ పాప నాశేశ్వరా దేవాలయానికి వచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు మహాసభ కాచిగూడ అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ రావు, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబు రావు, సప్పిడి భాస్కర్, సప్పిడి వెంకటేష్, తూము విజయ్, పందిరి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ రిజర్వేషన్లపై ఈనెల 21న ఓయూలో సత్యాగ్రహ దీక్ష

సికింద్రాబాద్ జూన్ 18(వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిన 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తేవాలని ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్ కిరణ్ కోరారు. ఈనెల 21న ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఓబిసి సత్యాగ్రహ దీక్షను నిర్వహించనున్నట్లు ఆయనవెల్లడించారు. ఈ మేరకు ఓయూలో నిర్వహించిన సత్యాగ్రహ దీక్ష గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమానికి నేషనల్ ప్రెసిడెంట్ కిరణ్, జాతీయ కార్యదర్శి మహేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ బీసీ రిజర్వేషన్ బిల్లును తక్షణమే భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ బీసీ సత్యాగ్రహ దీక్షను నిర్వహించబోతున్నామని తెలిపారు. బీసీలకు విద్యా, ఉద్యోగం, స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు అమలుచేయాలన్నారు. ఈ ఉద్యమానికి బీసీ మేధావులు, విద్యార్థి సంఘాలు, సామాజిక ఉద్యమకారులు పెద్ద ఎత్తున మద్దతు తెలిపి తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. బీసీలకు న్యాయం జరగాల్సిన ఈ కీలక సమయంలో కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే ఈ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో లక్కీ, రామ్ గౌడ్, ప్రశాంత్, శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.






## స్కూల్ బస్సులు, ఆటోలపై ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

### 9మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

సికింద్రాబాద్, జూన్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి): మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల కఠినంగా వ్యవహిస్తామని ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే , నార్త్జోన్ ట్రాపిక్ ఏసీపీ శంకర్ రాజు పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలను స్కూళ్లకు తీసుకువెళ్లే బస్సులు, ఆటోల డ్రైవర్లు డ్రైవింగ్లో జాగ్రత్తలు పాటించాలని కోరారు.ఈ మేరకు బుధవారం నగరంలోని నార్త్ జోన్ , వెస్ట్ జోన్ పరిధిలో స్కూల్ బస్సులు, ఆటోలపై ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. నార్త్ జోన్ పరిధిలో 17 ప్రాధాన్యత గల లొకేషన్లలో డ్రైవ్ నిర్వహించి839 స్కూల్ వాహనాలు తనిఖీ చేశారు.ఇందులో 288 స్కూల్ బస్సులు,297 స్కూల్ ఆటోలు,254 ఇతర స్కూల్ ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు ఉన్నట్లు ఏసీపీ శంకర్ రాజు తెలిపారు. ఇందులో 09 డ్రైవర్లు మద్యం సేవించివాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశామన్నారు. స్కూల్ పిల్లల భద్రత కోసం నిబంధనలు పాటించని, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఇలాంటి ప్రత్యేక డ్రైవులు నిరంతరం కొనసాగిస్తామని ఆయన వెల్లడించారు. ఈ తనిఖీల్లో పలువురు పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## కెపిహెచ్బి కాలనీ గృహ సముదాయాల పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్లు చేయాలి

### రెవెన్యూ మంత్రి శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ బోర్డ్ ఎండి గౌతమ్‌ను కలిసిన బండి రమేష్



కూకట్ పల్లిబీ జూన్ 18(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గ సమస్యల పరిష్కార%శీ% కోసమై టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ రెవెన్యూ మంత్రి శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ బోర్డ్ ఎండి గౌతమ్ ను బుధవారం వారి కార్యాలయాల్లో కలిశారు. ఈ మేరకు ప్రధానంగా నియోజకవర్గ పరిధిలోని కెపిహెచ్బి కాలనీ గృహ సముదాయాల రిజిస్ట్రేషన్లు ఎప్పటినుంచో పెండింగ్ ఉండడాన్ని రమేష్ వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వెంటనే స్థానిక నివాసుల సౌకర్యార్థం వాటిని రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం హై లెవెల్ కమిటీని నియమించాలని వారిని రమేష్ కోరారు. హౌసింగ్ బోర్డు ఇళ్ళు లబ్ధిదారులకు కేటాయించి సంవత్సరాలు గడిచినా, ఇప్పటికీ రిజిస్ట్రేషన్స్ కాకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. 630 అల్పాదాయ వర్గాల గృహాలతో పాటు, 270 సంపూర్ణ గృహాలు హిందూ ప్రాజెక్టులోని విల్లాలు, ఫ్లాట్స్, మంజీరా ఫ్లాట్స్ కేవలం చిన్న చిన్న కారణాలతో రిజిస్ట్రేషన్స్ ఆగిపోయాయని అన్నారు. అలాగే జేఎన్టీయూ పక్కన ఉన్న సాయి నగర్ ఫ్లాట్స్ రిజిస్ట్రేషన్ చిట్కో ప్రాజెక్ట్ విషయంలోనూ త్వరితగతిన నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ మేరకు వారికి వినతిపత్రం సమర్పించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు తగు సూచనలు చేసినట్ల రమేష్ పేర్కొన్నారు.

## మానసిక ప్రశాంతత పెంచేందుకు యోగా దోహదపడుతుంది

### స్వచ్ఛ భారత్ అభియాన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాధవరం కాంతారావు



కూకట్‌పల్లి, జూన్ 18(వాయిస్ టుడే): ప్రస్తుత సమాజంలో యాంత్రికమైన జీవనశైలితో ప్రతిఒక్కరు ఒత్తిళ్ళకు గురవుతున్నారు, మానసిక ప్రశాంతత మరియు శారీరక పటుత్వం పెంచేందుకు యోగా దోహదపడుతుందని కూకట్ పల్లి స్వచ్ఛ భారత్ అభియాన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాధవరం కాంతారావు అన్నారు, యోగా కొన్ని వేల సంవత్సరాల క్రితం భారతదేశంలో పుట్టిందని, ఋగ్వేదాలు, పౌరాణిక పుస్తకాలలో కూడా యోగా గురించి ప్రస్తావించబడిందని యోగాకు ముందు గురువే శివుడని చెబుతారు. మనస్సు, శరీరం మధ్య సామరస్యాన్ని తీసుకురావడానికి యోగా పనిచేస్తుంది. భారతీయ యోగాను చూసి ముక్కున వేలేసుకునే విదేశీయులు నేడు యోగా వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుని ఆచరిస్తున్నారు, 2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని నరేంద్రమోడి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుట గురించి ప్రతిపాదన చేశారు.ఈ తీర్మానానికి 193 ఐరాస ప్రతినిధులలో175 మంది మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు, ఇక 2025 లో అంతర్జాతీయ యోగా దినోత్సవం యొక్క థీమ్ " యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్ ." ఉంటుందని.. యోగా ద్వారా మన భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను, భారతీయుల జీవిన విధానాన్ని ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకొచ్చింది. మన భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఆయన స్ఫూర్తితో ప్రతి సంవత్సరం కూకట్ పల్లి స్వఛభారత్ అభియాన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యోగా వేడుకలు నిర్వహిస్తున్నామని, ఈ సంవత్సరం జూన్ 21, ఉదయం 6 గంటలకు, కూకట్ పల్లి ఎన్.కే.ఎన్.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించే అంతర్జాతీయ యోగా వేడుకలకు ఆరోగ్యాభిలాషులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కాంతారావు విజ్ఞప్తి చేశారు



## ఆరోగ్య భారత్ యోగ బ్రోచర్ ఆవిష్కరణ

కంటోన్మెంట్: జూన్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి): అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఆరోగ్య భారత్ లక్ష్యంగా కృషి చేస్తున్న ఇంటర్నేషనల్ యోగ ట్రైనర్ నారాయణ వారి బృందాన్ని, మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ అభినందించారు. బుధవారం కంటోన్మెంట్ ఇంపీరియల్ గార్డెన్ లో ఆరోగ్య భారత్ యోగా బ్రోచర్ ను మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ యోగా ట్రైనర్ నారాయణ మాట్లాడుతూ.. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 1 నుండి 22 వరకు నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగ వేడుకల్లో భాగంగా తాము ఆన్ లైన్ యోగా కేంద్రాన్ని ఎంచుకొని ప్రతిరోజు రెండు గంటలు వ్యాయామ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈనెల 21న జరిగే యోగ ప్రదర్శనలో లక్ష మందితో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒక్కొక్కరు ఒక రూపాయితో రిజిస్ట్రేషన్ చేసుకొని వచ్చిన అమౌంట్ ను ఆర్మీకి విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగ వ్యాయామం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోర్డు నామినేటెడ్ మెంబర్ భానుక నర్మద మల్లికార్జున్, కార్పొరేటర్ కొంత దీపిక, ఆరోగ్య భారత్ ప్రెసిడెంట్ శివ దుర్గ ప్రసాద్, డైరెక్టర్లు చింతమహా నాగరాజు, ఇల్లందు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.




## ఆర్థిక భారం పడని ఆర్టిజన్ కార్మికులందరినీ కన్వర్షన్ చేయాలి

**సిఐటియు ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్....**

**తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ....**

సికింద్రాబాద్.... వాయిస్ టుడే: తెలంగాణ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న 20,000 మంది ఆర్టిజన్స్ కార్మికులందరి నీ కన్వర్షన్ చేయాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ డిమాండ్ చేసింది. మంగళవారం రోజు తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జాక్ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద ఆర్టిజన్స్ కుటుంబ సభ్యులతో బహిరంగ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ హాజరై మాట్లాడారు. ఆర్టిజన్స్ కార్మికులు విద్యుత్ ప్రమాదాలతో చనిపోతున్నారని, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయినా ప్రమాదాలు నివారించడంలో యాజమాన్యం పూర్తిగా విఫలమైందని, కనీసం శవం దగ్గర కూడా అధికారులు వచ్చే పరిస్థితి లేదన్నారు. సంస్థలో 20, నుండి 25 సంవత్సరాలుగా సర్వీస్ చేసి రిటైర్ అయిన ఆర్టిజన్ కార్మికులకు కేవలం 40000 వేల రూపాయల నుండి 80,000 వేల రూపాయల వరకు మాత్రమే బెనిఫిట్ గా వస్తుందని, కార్మికుడికి ఇంత చిన్న మొత్తంలో రిటైర్మెంట్ బెనిఫిట్ రావడం చాలా అన్యాయమన్నారు. కావున విద్యా అర్హతలను బట్టి కార్మికులందరినీ కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టిజన్స్ కార్మికుల కన్వర్షన్ వల్ల ప్రభుత్వంపై గాని యాజమాన్యంపై గాని ఏ విధమైన ఆర్థిక భారం పడదని, ఆర్టిజన్స్ కున్న విద్యార్హతను బట్టి జేఎల్ఎం, సబ్ ఇంజనీర్, జూనియర్ అసిస్టెంట్, సబార్డినేట్ పోస్టులను ఆర్టిజన్స్ తో కన్వర్షన్ చేయాలనీ డిమాండ్ చేశారు. ఇదే సమస్యపై బహిరంగ సభ అనంతరం ట్రాన్స్కో, జెన్కో, టీజీఎస్పీడీసీఎల్, టీజీ ఎన్పీడీసీఎల్ యాజమాన్యాలకు సమ్మె నోటీసులు కూడా అందిస్తున్నామన్నారు. సమస్య తీవ్రతను బట్టి ప్రభుత్వం జేఏసీ తో చర్చలు జరిపి పరిష్కరించవలసిందిగా కోరుతున్నామన్నారు. విద్యుత్ సంస్థలపై ఆర్థిక భారం పడని ఆర్టిజన్స్ కన్వర్షన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో విద్యుత్ సంస్థ ఆర్టిజన్స్ కార్మికులు వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నేడు వాసాలమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు ఇవ్వనున్న

### గృహ నిర్మాణం సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో గురువారం రోజు ఉదయం 9:00 గంటలకు ఆదాయం, గృహనిర్మాణం సమాచార,ప్రజా సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వాసాలమర్రి గ్రామంలో 227 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ఉత్తర్వులను పంపిణీ చేయనున్నారు.ఈ సందర్భంగా వాసాలమర్రి గ్రామంలో సభ స్థలాన్ని పరిశీలించి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుర్కపల్లి మండలం తిర్మలాపూర్ గ్రామానికి విచ్చేసిన సందర్భంలో వాసాలమర్రిని అభివృద్ధి చేయాలని కోరగా అధికారులు వాసాలమర్రి గ్రామంలో సర్వే చేసి రిపోర్టు ఇచ్చారని, రేపు తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వస్తున్నట్లు తెలిపారు. వాసాలమర్రి గ్రామాన్ని గత ప్రభుత్వం అభివృద్ధి చేస్తానని చెప్పి వదిలేసారాని చెప్పారు.కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే వాసాలమర్రి గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు వాసాలమర్రి గ్రామంలో సుమారు 227 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పంపిణీచేయనున్నట్లు తెలిపారు..వాసాలమర్రి గ్రామంలో అల్లనేరడి పళ్ళు ఇచ్చి ఆగం చేసిన అగవ్వ కు మొదటి ఇందిరమ్మ ఇళ్ల ప్రోసిడింగ్ అందజేయనున్నట్లు తెలిపారు. కులగొట్టిన వాసాలమర్రి గ్రామాన్ని రేవంత్ రెడ్డి సహకారం తో కడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా రేపు వాసాలమర్రి గ్రామంలో జరగబోయే సభకు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే 42% బిసి రిజర్వేషన్ చట్టం అమలు చేయాలి

## యుద్ధ కార్యాచరణ చర్యలు చేపట్టాలి: రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య




సికింద్రాబాద్..వాయిస్ టుడే: స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే 42% బిసి రిజర్వేషన్ చట్టం అమలు చేయాలనీ, బీసీ రిజర్వేషన్ల హామీ అమలు కై యుద్ధ కార్యాచరణ చర్యలు చేపట్టాలని రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్ల కై ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో మహాదీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జాతీయ కార్యదర్శి నారాయణ, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, మాజీ ఎంపీ వి హనుమంతరావు, సీనియర్ అడ్వకేట్ జక్కుల వంశీకృష్ణ, ఎర్ర సత్యనారాయణ, కోలా జనార్ధన్ లు హాజరై పూర్తి మద్దతు తెలుపుతూ మాట్లాడారు. తూతూ మంత్రంగా బీసీల రిజర్వేషన్లను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టి కాలయాపన ఆలయాపన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. బీసీల రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఉన్న కేంద్రంపై నెట్టి కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అసెంబ్లీలో బిల్లు పాస్ చేయడం కాదు, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు, విద్య, ఉపాధి రంగాలలో రిజర్వేషన్ల అమలుకై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణ కార్యాచరణ చేపట్టాలన్నారు. గత 18 నెలలుగా హామీ అమల్లో అసాధారణ జాప్యం చేసిన రాష్ట్ర ప్రభుత్వం, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. రాజకీయ లబ్ధి కోణంలో కాకుండా సుదీర్ఘ కాల బీసీల ప్రధాన డిమాండ్ పై అవసరమైన చర్యలు చేపట్టి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తమ హామీ అమలుకై జీవో ఇచ్చి స్థానిక ఎన్నికలు పోదామని ప్రయత్నించినా, రిజర్వేషన్ల పెంపు లేకుండా పాత పద్ధతిలో ఎన్నికలకు పోదామని ప్రయత్నించిన రాష్ట్రం రావణకాష్టంగా మారుతుందని హెచ్చరించారు. 1986లో నాటి ఎన్టీఆర్ ప్రభుత్వం జీవో ద్వారా 44 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలకు విద్యా, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు ఇచ్చినా, కోర్టులు కొట్టివేసిన ఉదంతాన్ని ఆయన గుర్తు చేశారు. శాసనసభలో బిల్లు ఆమోదం చేసి ప్రార్లమెంటుకు నివేదించి చట్టం చేసినప్పుడే 42 శాతం అమలు అవుతాయని అన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి న్యాయబద్ధతతో కూడిన చట్టం చేయించి తమ నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని బీసీ సంఘాల నేతలు అఖిలపక్ష నాయకులు బీసీలు 42 శాతం రిజర్వేషన్లపై గట్టిగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు.

## ఆర్ బి నగర్‌లో వేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

### – పీసీసీ డెలిగేట్ తంగేళ్లపల్లి రవి కుమార్



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి పట్టణం లొ ని ఆర్.బి నగర్ లొ ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీసీసీ డెలిగేట్ తంగళ్లపల్లి రవి కుమార్ పాల్గోని ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్లకార్యక్రమం వల్ల రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. గత 10ఏండ్లు గా ఒక్క ఇల్లు కూడ ఇవ్వని ప్రభుత్వం బి ఆర్ ఎస్ అని ఆయన అన్నారు. ఈ సందర్బంగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లొ వార్డు కౌన్సిలర్ వడిచార్ల లక్ష్మి కృష్ణ యాదవ్. డాకూరి ప్రకాష్,గుండు రాజేశ్వరి,వినోద్ తదితరులు పాల్గోన్నారు.



సెక్రటేరియట్‌లో నూతన మంత్రిగా భాద్యతలు స్వీకరించిన వివేక్ వెంకటస్వామి ని మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తదితరుల దృశ్యం.

– భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)

# ఉద్యమకారులు, నిరుద్యోగులతో చెలగాటం ఆడొద్దు..

**ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి....**

**జస్టిస్ చంద్రకుమార్....**

**ప్రజాస్వామ్య తెలంగాణ కోసం మరో ఉద్యమం చేయాలి....**

**పాశం యాదగిరి....**



సికింద్రాబాద్ (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించి ఎన్నో త్యాగాలు చేసిన తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, ఉద్యమకారులు, నిరుద్యోగులతో చెలగాటం నిప్పుతో చెలగాటం ఆడినట్లు అవుతుందని జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి జస్టిస్ చంద్రకుమార్, పాశం యాదగిరి, అరుణోదయ విమలక్క, సాంస్కృతిక సమాఖ్య చైర్మన్ వెన్నెల గద్దర్ లు పాల్గొని మాట్లాడారు.సాధించుకున్న తెలంగాణలో ఉద్యమకారులు ఎన్నో కష్టాలు పడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోలో పొందుపరచిన అంశాలైన ఉద్యమకారులను గుర్తించి వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, విద్యార్థులు, ఉద్యమకారులపై కేసులను ఎత్తివేయాలని, అమరుల కుటుంబాలకు ఉద్యోగంతో పాటు 25 వేల రూపాయల పెన్షన్ ఇవ్వడం కోసం వెంటనే ప్రకియ ప్రారంభించాలని అన్నారు. ఉద్యమకారుల గుర్తింపు కోసం చట్టబద్ధమైన కమిటీని నియమించి మార్గదర్శకాలను ప్రకటించాలన్నారు. భౌతికంగా నష్టపోయిన వారికి, ఉద్యోగ అర్హత వయసు కోల్పోయిన వారికి ఉపాధి కల్పించాలని, ఉద్యమకారులకు 25 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించి ఆరోగ్య భద్రత కల్పించాలని కోరారు. ఉద్యమకారులకు బస్సుల్లో, రైళ్లలో ఉచిత ప్రయాణం కల్పించాలని, స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం, ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రపంచంలో ఎక్కడైనా స్వేచ్ఛ, స్వాతంత్రం, వెలుగు లభించిందంటే ఉద్యమకారుల పోరాటాలు, త్యాగాల వల్లనేనని అలాంటి ఉద్యకారులను ఆదుకోవడంలో ప్రభుత్వం అలసత్వం వీడాలని అన్నారు. ఉద్యమకారుల ఆకాంక్షలు సాధించుకోవడానికి మరో ఉద్యమానికి తెలంగాణ ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వస్తె ప్రజల జీవితాలు బాగుపడుతాయని నక్సలైట్లు ప్రాణ త్యాగాలు చేశారని, ఎన్నో ఉద్యమాలు జరిగాయని, తెలంగాణలో నేటికి భూ పంపిణీ జరగలేదని, ఫార్మా కంపెనీల, కాలుష్యం ఆగలేదని, ఓపెన్ కాస్ట్ ల విధ్వంసం ఆగలేదని, ఆధిపత్య వర్గాల దోపిడీ ఆగలేదని అన్నారు. గద్దర్, మారోజు వీరన్న లాంటి త్యాగధనులు కలలు కన్నా తెలంగాణ కోసం ఉద్యమకారులు మరో ప్రజాస్వామిక ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉద్యమకారులు ఉద్యమాలతో పాటు రాజకీయ యుద్ధానికి సిద్ధం కావాలని, రాజకీయ అధికారం ద్వారానే ప్రజలకు నిజమైన స్వేచ్ఛ, స్వాతంత్రాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వెన్నపూజ పరుషరాజు, బత్తుల సిద్ధేశ్వర్లు, పసునూరి రవీందర్, మన్నారం నాగరాజు, పటేల్ వనజ, ఏటిగడ్డ అరుణ, అంబు రాథోడ్, బుల్లెట్ వెంకన్న, రఫీ, గాడ్గే, సోహర బేగం, కోలా జనార్దన్ గౌడ్, సింగారపు అరుణ, కేడెల ప్రసాద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 83 శాతం తగ్గిన మావోయిస్టుల హింస

**ఈ మార్పు ప్రభుత్వ రణ నీతి, సుస్థిర పాలనా విధానాల ఫలితమే**

**వచ్చే మార్చినాటికి "నక్సల్స్ రహిత భారత్"**

**ఉగ్ర పోరులో ఎన్ఎస్జీ సేవలు భేష్.**

**ఉగ్రవాదంపై ఖచ్చితమైన దాడులకు, హైజాక్ వ్యతిరేక ఆపరేషన్లకు కేరాఫ్ అడ్రస్**

**పౌరుల రక్షణ, బాంబ్ నిర్వీర్యం, జాతీయ విపత్తు సహాయక చర్యల్లో ఎన్ఎస్జీ సేవలు అమూల్యం**

**అంతర్గత భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నాం**

**వికసిత్ భారత్ రాజకీయ నినాదం కాదు. 140 కోట్ల భారతీయుల కల**

**ఉగ్రవాదం, మత్తుపదార్థాల అక్రమ రవాణా**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి**

**హర్యానాలోని మానేసర్‌లో ఎన్ఎస్జీ క్యాంపస్ కు విచ్చేసిన కేంద్ర మంత్రి**



హర్యానా, జూన్18(వాయిస్ టుడే): 2010తో పోలిస్తే వామపక్ష తీవ్రవాద హింస 83 శాతం మేరకు తగ్గిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. మోదీ ప్రభుత్వ రణ నీతి , సుస్థిర పాలన విధానాల ఫలితంగానే ఈ మార్పు వచ్చిందన్నారు. 2026 మార్చి నాటికి "నక్సల్స్-రహిత భారత్" (నక్సల్-ముక్త్ భారత్) లక్ష్యాన్ని సాధించేందుకు వంద శాతం పూర్తి నిబద్ధతతో ముందుకు సాగుతున్నామన్నారు. ఇది కేవలం ఒక సంకల్పమే కాదని, ఒక ఉద్యమంగా కొనసాగుతోందన్నారు. భారత్‌ను నక్సలిజం, టెర్రరిజం నుండి విముక్తి చేసి శాంతియుత, సుసంపన్న, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు క్రుషి చేస్తున్నామన్నారు. 2047 నాటికి భారతదేశం "వికసిత భారత్" లక్ష్యాన్ని అధిగమించి విశ్వగురు స్థానంలో నిలవాలన్నదే మోదీ ప్రభుత్వ లక్ష్యమన్నారు.హర్యానా రాష్ట్రంలోని మానేసర్ లోని నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ క్యాంపస్ కు విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ తొలుత శౌర్యస్థల్ వద్ద విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఎన్ఎస్జీ వీరులకు నివాళులు అర్పించారు. అనంతరం ఎన్ ఎస్జీ నివాస సముదాయాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. స్థానికంగా నిర్మించిన ఎన్ఎస్జీ స్టేడియాన్ని, స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించారు. ఎన్ఎస్జీ సిబ్బంది చేపట్టిన ఆపరేషనల్ డెమో ప్రదర్శనలను తిలకించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర మంత్రితోపాటు ఎన్ఎస్జీ డైరెక్టర్ జనరల్ బి.శ్రీనివాసన్, ఐజీలు దీపక్ కుమార్ కేడియా(హెడ్ క్వార్టర్స్), మేజర్ జనరల్ ప్రవీణ్ చాబ్రా(ఆపరేషన్స్), మేజర్ జనరల్ వికాస్ చౌదరి(ట్రైనింగ్), ప్రిన్సీ రాణి(ప్రొవిజనింగ్) తదితరులు పాల్గొన్నారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ నేషనల్ సెక్యూరిటీ గార్డ్ పేరు వినగానే మన కళ్ల ముందు కనిపించేది బ్లాక్ క్యాట్ కమాండోలు వీరత్వమే. అంకితభావం, అసాధారణ నైపుణ్యాలకు ప్రతీక నేషనల్ సెక్యూరిటీ గార్డ్. ఎన్ఎస్జీ చూపిన ధైర్య సాహసాలు దేశమంతా ఎన్నోసార్లు గర్వపడేలా చేసింది. ఉగ్రవాదంపై ఖచ్చితమైన దాడులు, హైజాక్ వ్యతిరేక ఆపరేషన్ల ద్వారా పౌరుల రక్షణ,బాంబ్ నిర్వీర్య కార్యకలాపాలు, లేదా జాతీయ విపత్తుల సమయాల్లో చేపట్టే సహాయక చర్యల సమయంలో ఎన్ఎస్జీ అసాధారణ ప్రతిభను చాటుతోంది.ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో ప్రపంచవ్యాప్తంగా జరిగిన ప్రయత్నాలకు సంపూర్ణ మద్దతు ఇవ్వడానికి మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉంది. శాంతియుత, సుసంస్కృత సమాజాన్ని నిర్మించేందుకు కంకణం కట్టుకుంది. ఇటీవల నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ మన సక్సెస్ కు ప్రత్యక్ష ఉదాహరణ. పాకిస్తాన్ ప్రేరేపిత పహల్గాం ఉగ్రవాద దాడికి భారత్ ధీటైన జవాబిచ్చింది. మన సైన్యం పాకిస్తాన్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది. ఉగ్రవాదులను మట్టుపెట్టి వారి కుట్రలను కూలదోసింది.మన శక్తి కేవలం ఆయుధాల్లోనో, టెక్నాలజీలోనే లేదు. మన జవాన్ల ధైర్యసాహసాలు, క్రమశిక్షణ, దేశభక్తిలో ఉంటుంది. ఎన్ఎస్జీ కమాండోల శిక్షణ, వారి మానసిక, శారీరక ధృఢత్వం, త్యాగపూరిత సేవాభావం మనందరికీ ప్రేరణ.ముంబై 26/11 దాడి నుండి ఇటీవలి ఉగ్రవాద చర్యల వరకు ప్రతి సందర్భంలోనూ భారత్ ఉగ్రవాదానికి గట్టి సమాధానమిస్తూ తన ప్రతిభను చాటుతున్న ఎన్ఎస్జీకి హ్యాట్సాఫ్. ప్రస్తుతం యుద్ధం కేవలం సరిహద్దుల్లోనే కాదు. సైబర్ స్పేస్‌లో, సమాచార రంగంలో,ఇంకా మన పట్టణాల మధ్యలో కూడా జరుగుతోంది. ఉగ్రవాదం, సైబర్ దాడులు, హైబ్రిడ్ వార్ వంటి కొత్త సవాళ్లు మనముందున్నాయి. ముందెన్నడూ లేనంతగా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో,ఎన్ఎస్జీ పాత్ర మరింత కీలకంగా మారింది. మీరు కేవలం మన దేశంలోని అంతర్గత భద్రతకు వెన్నెముక గానే కాకుండా, ఆధునిక యుద్ధాలలో ఉత్పన్నమయ్యే సంక్లిష్టతలను సైతం సమర్థంగా సమాధానం ఇచ్చే శక్తిగా నిలుస్తున్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తీసుకున్న చర్యలు మన సైనికుల ఆత్మవిశ్వాసాన్ని ఎక్కడా తగ్గనివ్వలేదు. భారతదేశం అనేక దశాబ్దాలుగా సరిహద్దు ఉగ్రవాదానికి బాధితురాలే. ఉగ్రదాడులతో ఎందరో అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఉగ్రవాదులు దాడి చేయాలనే ఆలోచన వస్తేనే వణుకుపుట్టేలా చేస్తున్నాం. ఉగ్రవాద నిర్మూలనలో రాజీ లేదు. దేశ భద్రత, గౌరవం ఇవే మాకు ప్రథమ ప్రాధాన్యత. నరేంద్రమోదీ ఆధ్వర్యంలో నవభారత్ నిర్మాణం కోసం అహర్నిశలు కేంద్రం క్రుషి చేస్తోంది.ఎన్ని సవాళ్లు ఎదురైనా మన ఉక్కు సంకల్పం ముందు అవి నిలబడలేవు. మనవైపు కన్నెత్తి చూసే వాళ్లు, ఇకపై మళ్లీ చూసే పరిస్థితిలో ఉండరనే సంకేతాలను "ఆపరేషన్ సింధూర్" ద్వారా శత్రుదేశాలకు సమర్థవంతంగా పంపించగలిగాం. దేశ ప్రజల భద్రత కోసం అవసరమైన ప్రతీ అడుగును తీసుకుంటుందన్న స్పష్టమైన సందేశం ఇచ్చాం. సశస్త్ర దళాల శ్రేష్ఠత, అంకితభావానికి ఆపరేషన్ సింధూర్ నిదర్శనం. ప్రధానమంత్రి, హోం మంత్రి ఆదేశాల మేరకు అంతర్గత భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ముందడుగు వేశాం. ఆధునిక ఆయుధాల వినియోగం మొదలుకొని, రహస్య దర్యాప్తు సంస్థల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం వరకూ అనేక ఏజెన్సీల సహకారంతో ఒక సమగ్ర వ్యవస్థను సిద్ధం చేశాం.మోదీ ప్రభుత్వం రక్షణ, భద్రతా రంగాలలో ఆత్మనిర్భరతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోంది. అందుకే 2025వ సంవత్సరాన్ని 'రక్షణ సంస్కరణల సంవత్సరం'గా ప్రకటించినం.తద్వారా సశస్త్ర దళాలను సాంకేతికంగా అభివృద్ధి చేయడంతోపాటు యుద్ధానికి సన్నద్ధంగా తయారుచేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎన్ఎస్జీ దళాలను కూడా కృత్రిమ మేథస్సు, డ్రోన్ టెక్నాలజీ, ఆధునిక ఆయుధ వ్యవస్థలతో సమృద్ధిగా అనుసంధానిస్తున్నాం దీనివల్ల వారు ఏ పరిస్థితిలోనైనా మరింత సమర్థవంతంగా స్పందించగలుగుతారు. ఆత్మనిర్భరత ఒక ఎంపిక కాదు, ఈ కాలానికి అత్యవసరం కూడా. నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ఆత్మనిర్భరత వైపు దృఢంగా అడుగులు వేస్తోంది. ఈ ప్రయాణంలో మన కేంద్ర ఆర్మ్‌డ్ పోలీస్ బలగాలు కూడా కీలక పాత్ర పోషిస్తున్నాయి. మా లక్ష్యం దేశాన్ని రక్షించడం మాత్రమే కాదు, మన జవాన్లు, వారి కుటుంబాలకు మెరుగైన భద్రత, గౌరవనీయమైన జీవితం గడిపేలా చూడడం కూడా. ఎన్ఎస్జీతోపాటు భద్రతా బలగాలకు కేంద్రం అన్ని విధాలా అండగా ఉంటుంది. వారి సంక్షేమం కోసం, వారి కుటుంబాల భవిష్యత్తు కోసం, భద్రమైన భారతదేశ నిర్మాణం కోసం పనిచేస్తోంది. అందులో భాగంగానే మానేసర్‌లోని ఎన్ఎస్జీ సిబ్బందికి మెరుగైన సౌకర్యాలు కల్పనకోసం వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నాం. ఇప్పటికే ఎన్ఎస్జీ ప్రాంగణంలో ప్రపంచ స్థాయి సదుపాయాలు ఉన్నాయి. దీనిని మరింత అభివృద్ధి చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో, భారత ప్రభుత్వం వామపక్ష ఉగ్రవాదం వంటి తీవ్రమైన సమస్యను మూలాలతో సహా నిర్మూలించేందుకు వేగంగా ముందుకు పోతోంది.2010తో పోలిస్తే వామపక్ష తీవ్రవాద హింస 83 శాతం తగ్గింది. హింసలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్యలో 85 శాతం తగ్గుదల నమోదైంది.ఈ మార్పు అనేది ప్రభుత్వ రణ నీతి, సుస్థిర పాలన విధానాల ఫలితం. 2026 మార్చి నాటికి "నక్సల్స్-రహిత భారత్" (నక్సల్-ముక్త్ భారత్) లక్ష్యాన్ని సాధించేందుకు వంద శాతం పూర్తి నిబద్ధతతో ముందుకు సాగుతున్నాం. ఇది కేవలం ఒక సంకల్పం కాదు. ఇది ఒక ఉద్యమం.భారత్‌ను నక్సలిజం, టెర్రరిజం నుండి విముక్తి చేసి శాంతియుత, సుసంపన్న, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే ఉద్యమం. 2047నాటికి భారతదేశం "వికసిత భారత్" లక్ష్యాన్ని అధిగమించి విశ్వగురు స్థానంలో నిలవాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ఆశాజనక పురోగతిని సాధించింది. మనం అభివృద్ధి చెందుతున్న దేశం అనే దృక్పథం నుండి బయట పడి వికసిత దేశంపైపు అడుగులు వేస్తోంది. "వికసిత భారత్ 2047" కేవలం ఒక రాజకీయ నినాదం కాదు. ఇది 143 కోట్ల భారతీయుల కలల సంగమం, వారి ఆకాంక్ష. వికసిత భారత్ కేవలం ఆర్థికంగా మాత్రమే శక్తివంతంగా ఉండడమే కాకుండా అక్కడ ఉగ్రవాదం, మత్తుపదార్థాల అక్రమ రవాణా, గందరగోళానికి చోటు ఉండదు. 2047 నాటికి భారతదేశం ఒక సురక్షితమైన, శక్తివంతమైన, సమ్మిళిత దేశంగా మారడం తథ్యం. "రండి...మనమందరం కలిసికట్టుగా ఒక కొత్త భారత్‌ను నిర్మిద్దాం. దేశం సాంకేతికంగా, ఆర్థికంగా శక్తిమంతంగా ఉండటమే కాదు.నైతికతలోను, సాంస్కృతికంగా కూడా ప్రపంచానికి మార్గనిర్దేశం చేసే చర్యల్లో అందరం భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నా అన్నారు.

## రైతు భరోసా నిధులు జమ

**– ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు**



ఇల్లందకుంట జూన్ 18 (వాయిస్ టుడే): మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఒక ప్రకటనలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాదాపు మూడు రోజుల నుండి రైతు భరోసా నిధులను రైతుల ఖాతాలలో ఎకరానికి 6000 చొప్పున జమ చేయడం జరిగిందని అన్నారు. సాగు చేసే ప్రతి ఎకరానికి రైతు భరోసా విడుదల చేశారన్నారు. వర్షాకాలం రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలలో జమ కావడం వల్ల రైతుల కళ్ళలో ఆనందోత్సవాలు వెల్లి విరిసాయన్నారు. 9 రోజులలో తొమ్మిది వేల కోట్లు అర్హులైన ప్రతి ఒక్క రైతు ఖాతాలలో జమ చేస్తారని అన్నారు. 70 లక్షల రైతన్నల చెంతకి నేరుగా వారు అకౌంట్లో జమ చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర వ్యవధిలో రైతుల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్లో పెద్దపీట వేసింది అన్నారు మన దేశంలో ఏ రాష్ట్రం ఇంత ఎక్కువ ఖర్చు చేసిన దాఖలాలు లేవు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు ధాన్యం కొనుగోలు సన్నాలకు బోనస్ ,రైతు బీమా, పంట బీమా ఇస్తున్న ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. గత ప్రభుత్వం పంట బీమా నిర్వీర్యం చేసిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు అందించే రైతు భరోసా పెట్టుబడి సహాయం పొందడానికి ఇంతవరకు దరఖాస్తు చేసుకొని రైతు సోదరులు దరఖాస్తు చేసుకోవాలని ఈ అవకాశం ఈనెల 20 వరకు ఉందని రైతులు వారి వెంట పట్టాదారు పాసుబుక్ ,ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ మొబైల్ నెంబర్ తో వ్యవసాయ శాఖ ఏవో ,ఏఈవో గార్లకు అందజేయాలన్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న రైతు భరోసా వస్తున్న రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు.



## స్తంభంపల్లిలో ఇంటింటి సర్వే

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 18: ప్రజల శ్రామిక శక్తి ఉద్యోగ ఉపాధి స్థితిగతులపై మండలంలో ఎంపిక చేయబడిన గ్రామాలలో సర్వే నిర్వహిస్తున్నారు. నిరుద్యోగ ఉద్యోగ అక్షరాస్యత స్థితిగతులపై కేంద్ర ప్రభుత్వం నేషనల్ షాంపిల్ సర్వే ఆఫీస్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు ప్రజల ఉపాధి అక్షరాస్యతతో పాటు తదితర అంశాలపై సర్వే డేటాను ట్యాబ్ లో నమోదు చేశారు. ప్రతి ఏటా గ్రామీణ పట్టణ ప్రాంతాలలో సాధన స్థితి మరియు సి డబ్ల్యూ ఎస్ రెండిటిలోనూ ఉపాధి నిరుద్యోగ సూచికలను అంచనా వేయడానికి వివరాలు సేకరించినట్లు సర్వే ఎన్యూమినేటర్ గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి షబానా అంగన్వాడి టీచర్ ,ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.



## కూచిపూడి కళాకారిణి నిర్వి రెడ్డిని అభినందించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

కరీంనగర్, జూన్ 18(వాయిస్ టుడే): హుజురాబాద్ పట్టణానికి చెందిన ఐదవ తరగతి విద్యార్థిని, కూచిపూడి కళాకారిణి నిర్విరెడ్డిని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అభినందించి సన్మానించారు.తూర్పుగోదావరి జిల్లాలో జూన్ 12 నుండి 15 వరకు జరిగిన కూచిపూడి నృత్య పోటీల్లో నిర్విరెడ్డి ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ మేరకు కూచిపూడి పోటీలు నిర్వహించిన రాజమండ్రి శ్రీ రాధాకృష్ణ కళాక్షేత్ర నిర్వాహకులు నిర్వి రెడ్డికి ప్రథమ స్థానంలో నిలిచిన సర్టిఫికెట్ తో పాటు, మెమొంటోను ప్రధానం చేశారు. హుజురాబాద్ వాస్తవ్యులైన కూచిపూడి కళాకారుని నిర్విరెడ్డి , ఆమె తల్లిదండ్రులు మహేందర్ రెడ్డి, వినోద బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రాచీన కళలో అతి ప్రాముఖ్యమైన కూచిపూడిలో నిర్విరెడ్డి రాణించడం,రాజమండ్రిలో జరిగిన పోటీల్లో ప్రథమ విజేతగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. కూచిపూడి లో నిర్వి రెడ్డి మరింత ఉన్నత స్థానానికి వెళ్లాలని, భవిష్యత్తులో జాతీయస్థాయిలో జరిగే పోటీల్లో సైతం పాల్గొని తగిన గుర్తింపు తెచ్చుకోవాలని నిర్విరెడ్డికి సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు చిదురాల రాణి శ్రీనివాస్ బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు పాల్గొన్నారు.ద



## కన్నుల పండుగగాశ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు

తిమ్మాపూర్, జూన్ 18(వాయిస్ టుడే): తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీరామ సాయి , శ్రీ సంతాన నాగేంద్ర స్వామి దేవాలయ 14వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా, కన్నుల పండుగ జరిగాయి. వేద పండితులు శ్రీ తిరునగిరి వెంకటాద్రి స్వామి, శ్రీ తిరునగిరి చక్రధర స్వామి ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు , అభిషేకం , హోమ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు చిందం నరసయ్య, దేవాలయ కమిటీ బాధ్యులు గడప శేఖర్, సిరిపురం శ్రీనివాస్, సల్ల మల్లేశం, ఐతం వెంకన్న, బండి కుమార్, నూనె మధు , కొట్టాల శ్రీనివాస్ , వరాల నరసింగం, వకుళభరణం శ్రీనివాస్,బూట్ల కరుణాకర్, నారాయణ , సుధాకర్ రెడ్డి,రాజిరెడ్డి, చిందం అంజి , కొత్తూరి శ్రీనివాస్, జంగపల్లి వినయ్, ప్రశాంత్, స్వామి, రమేష్, వెంకటేష్ తదితరులతోపాటు శ్రీ వెంకటేశ్వర కాలనీ మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో విద్యార్థులకు స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు

**– మండల విద్యాధికారి రాములు నాయక్**



ఇల్లందకుంట జూన్ 18 (వాయిస్ టుడే) : తెలంగాణ స్పోర్ట్స్ పాఠశాలలో ప్రవేశం కోసం మండల స్థాయిలో విద్యార్థులకు బుధవారం ఎంపిక పోటీలు నిర్వహించినట్లు ఇల్లందకుంట మండల విద్యాధికారి రాముల నాయక్ తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కోసం సిరిసేడు ప్రభుత్వ పాఠశాల మైదానంలో మండల ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ బి.సత్యనారాయణ ఆధ్వర్యంలో వివిధ క్రీడా పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేశామన్నారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు జిల్లాస్థాయిలో జూన్23 నుండి 26వరకు పోటీలు నిర్వహిస్తారని జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో జూలై 1 నుండి 5 వరకు విద్యార్థులను ఎంపిక చేసి తెలంగాణ రాష్ట్రం లో ఉన్న హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ స్పోర్ట్స్ పాఠశాలలో 60మంది బాలికలకు 60 మంది బాలుర లకు అడ్మిషన్ అందిస్తారని తెలిపారు..ఈ కార్యక్రమంలో సిరిసేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఇల్లందకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఉమాదేవి, టేకుర్తి మోడల్ స్కూల్ పిజికల్ డైరెక్టర్ రమేష్, బూజునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సంపత్, సిరిసేడు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



## బోయినపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా పట్నం ప్రసాద్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 18: బోయినపల్లి మండల ఐజేయు ప్రెస్ క్లబ్ ఎన్నికలు బుధవారం ఏకగ్రీవంగా జరిగాయి.అధ్యక్షులుగా పట్నం ప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఉపాధ్యక్షులుగా గడ్డం తిరుపతి, గజ్జెల శ్రీనివాస్, కత్తెరపాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా నల్లగొండ వేణుగోపాల్ గౌడ్, కోశాధికారిగా కాసరపు శ్రీధర్ గౌడ్, కార్యదర్శిగా అతి కం రాజశేఖర్ గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా మైలారం మహేష్ , కూస రవి, కార్యవర్గ సభ్యులుగా దుంపేటి శ్రీనివాస్, పెంతల సంపత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు పట్నం ప్రసాద్ మాట్లాడుతూ తన నియమాకానికి కృషి చేసిన జర్నలిస్టు సోదరులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పట్నం ప్రసాద్ ను జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు.జర్నలిస్టుల సమస్య ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సావనపల్లి గణేష్,శరత్, లు ఉన్నారు.



## నాడు మిడ్ మానేరు కళకళ నేడు విల విల..

**తెలంగాణా గుండె కాయ, మిడ్ మానేరును ఎండబెడతారా..**

**చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 18: బోయినిపల్లి మండలం రాజరాజేశ్వర మిడ్ మానేరు ను స్థానిక బిఆర్ఎస్ నాయకులతో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కలసి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మేడిగడ్డ నుంచి అనేక లిఫ్టులు, కాలువలు, పంప్ హౌజ్‌ల ద్వారా మిడ్ మానేరుకు గోదావరి నీరు చేరేదని, అక్కడి నుంచి ప్రధాన ప్రాజెక్టులైన లోయర్ మానేరు, అన్నపూర్ణ, రంగనాయక సాగర్ , మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్‌కు వెళ్ళేవి అని అన్నారు.

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో అత్యంత కీలకమైన మిడ్‌మానేరు ప్రాజెక్టు నీళ్ల లేక వెలవెలబోతుందని, రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మాన్వాడ వద్ద మానేరువాగుపై నిర్మించిన రాజరాజేశ్వర మిడ్ మానేరు ప్రాజెక్ట్ సామర్థ్యం 27.50 టీఎంసీలు కాగా ప్రస్తుతం అతి తక్కువ గా నీళ్లు మాత్రమే ఉన్నాయని అన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు నుంచి ఎత్తిపోసిన నీళ్లతో గతంలో మిడ్ మానేరు నిత్యం జలకళతో ఉండేదని, కానీ, మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు కుంగిపోయింది అన్న సాకుతో కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు విడుదల చేయక పోవడం తో ఆ ప్రభావం మిడ్‌మానేరుపై పడిందని అన్నారు. నీటి నిల్వలు లేక మిడ్‌మానేరు వద్ద ఎత్తిపోతలు ఆపేయడంతో సమీపంలో చెరువులు, కుంటలు కూడా ఎండిపోయాయని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన ప్రయత్నాలను గుర్తుచేసుకుంటూ, "కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, అప్పర్ మానేర్ మరియు మిడ్ మానేర్ జలాశయాల ద్వారా వాగులు, చెరువులను నింపడం ద్వారా మండే వేసవిలో కూడా రైతులను రక్షించాము. ఇప్పుడు, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయి రైతన్నలు ఎంతో నష్ట పోయారన్నారు. హాలో వెంట నాయకులు గుంటు శంకర్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, కమల్ గౌడ్ ఉన్నారు.

## తప్పు చేసిన పోలీసు అధికారులను తప్పించాలి: ఎర్రబెల్లి ప్రదీప్ రావు



వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 18 : మాజీ ఏమ్మెల్సీ కొండా మురళీధర్ రావుకు ఏ పదవి లేకున్న,ఏసీపీతో సహా పోలీసులు రక్షణ వలయంగా సేవలు అందించడాన్ని, బిజెపి రాష్ట్ర పార్టీ కమిటీ సభ్యుడు వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఖండించారు. ఇటీవల మురళీధర్ రావు వరంగల్ లో పలు అధికారిక కార్యక్రమాలతో పాటు వివాహ విందులు, వినోదాలకు వెళ్ళినప్పుడు వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ తో పాటు మిల్స్ కాలనీ, ఇంతేజార్ గంజ్ మట్టేవాడ సీఐ లతోపాటు ఎస్సైలు పోలీస్ సిబ్బంది అయన వెంట ఎస్కార్ట్ గా వెళ్లడాన్ని అయన తప్పుపట్టారు. పోలీసుల పొరపాటును గుర్తించి వరంగల్ సి పి సన్ ప్రీత్ సింగ్ ఏసీపీ నందిరాం నాయక్ తోపాటు పోలీసులకు షోకాజ్ నోటీస్ ఇవ్వడాన్ని అయన స్వాగతించారు. షోకాజ్ నోటీస్ తో సరిపుచ్చకుండా తప్పు చేసిన వారిని విధుల నుంచి తప్పించాలని. ఏసీపీ నందిరాం నాయక్ తోపాటు బాధ్యులందరినీ తక్షణమే సస్పెండ్ చేయాలని అయన డిమాండ్ చేశారు కానిపక్షంలో బీజేపీ పార్టీ పక్షాన ఆందోళన చేపడతామని స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే పదవికి అనర్హుడు కౌశిక్ రెడ్డి: ప్రణవ్‌బాబు

**- ఎమ్మెల్యే పదవి అడ్డుపెట్టుకొని అరాచకాలు.**

**- బీఆర్ఎస్ నేతలు ఫ్రస్ట్రేషన్‌కు గురవుతున్నారు.**

**- స్కాంలు బీఆర్ఎస్ చేస్తే,స్కీంలు ప్రవేశపెట్టి ప్రజాదరణ పొందుతున్నాము.**

**- ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ విధానం**



జమ్మికుంట జూన్ 18 (వాయిస్ టుడే) : ఎం ఎల్ ఏ గా గెలిచిన 15 నెలల్లో కౌశిక్ రెడ్డి అనేక బెదిరింపులు,అరాచకాలు,అక్రమాలు చేసి హుజురాబాద్ పరువుతీస్తున్నాడనీ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బుధవారం రోజున జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లిలో గల శ్రీ భక్తఆంజనేయ స్వామి 33వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి తప్పు చేశాడు కనుకనే భయపడి ముందస్తు బెయిల్ కు పోయాడని,గతంలో సన్నిహితంగా ఉన్న గ్రానైట్ వ్యాపారి కుటుంబ సభ్యులు ఏకంగా ఎమ్మెల్యేపై కేసు పెట్టడం అంటే కౌశిక్ రెడ్డి ఏ విధంగా అరాచకం చేశాడో అర్థం అవుతుందని అన్నారు. ఎన్నికల్లో గెలిపించికపోతే చస్త అని సెంటిమెంట్ తో గెలిచి ఇప్పుడు కేసు కొట్టివేయమని కోర్టుకు ఎక్కారని,న్యాయస్థానాలు ఎన్నిసార్లు మొట్టికాయలు వేసినకూడా కౌశిక్ రెడ్డికి బుద్ధిరావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు.ఇలాంటివి ఇప్పటికైనా మానుకోవాలని అన్నారు.

**కౌశిక్ రెడ్డి పిచ్చి బీఆర్ఎస్ నాయకులకు పట్టింది..**

బీఆర్ఎస్ నాయకురాలు కవిత చెప్పినట్లుగా పార్టీలో దయ్యాలు ఉన్నాయని ఆ దయ్యంలో కౌశిక్ రెడ్డి మొదటి వరసలో ఉంటారని,కౌశిక్ రెడ్డి పిచ్చి బీఆర్ఎస్ నాయకులకు పట్టిందనీ అందుకనే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.కేటీఆర్ ఇంతకుముందు కొంచెం పద్ధతిగా మాట్లాడేవారని ఇప్పుడు కౌశిక్ రెడ్డి వెనక ఉండడం వల్ల ఆ పిచ్చి కేటీఆర్ కు పట్టినట్లుందని అని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి పై ఇంకోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోబోమనీ హెచ్చరించారు.ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ విధానమని,గడిచిన పదిహేను నెలల్లో మా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని గత బీఆర్ ఎస్ ప్రభుత్వ హయంలో కాళేశ్వరం అవినీతి,ఫోన్ ట్యాపింగ్,కార్ రేసింగ్లో అవినీతి,గొర్ల స్కాంలాంటి అవినీతిలో కూరుకుపోయారని అన్నారు.

**దళారులను నమ్మకండి,అర్హులందరికీ దళిత బంధు అందజేస్తాం..**

దళిత బంధు విషయంలో లబ్ధిదారులెవరు దళారులను నమ్మిమోసపోవద్దని,గతంలో ఓట్ల కోసం మిమ్మల్ని వాడుకున్నారని ఓట్లు లేకపోయినా నా హుజురాబాద్ ప్రజల దళితుల కోసం ప్రభుత్వంతో మాట్లాడి దళితబంధు నిధుల విడుదలకు కృషి చేశామని అన్నారు.స్వచ్ఛంధంగా అధికారులకు మీ పత్రాలు సమర్పించి నిధులు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల స్థాయి నాయకులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొన్న కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**మధ్యాహ్న భోజన నాణ్యత పరిశీలన**

**బడిబాటలో విద్యార్థుల నమోదు పరిశీలించిన కలెక్టర్**



వరంగల్/ ఖిలా వరంగల్ 18 జూన్ : తల్లితండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా బడికి పంపించాలని, విద్యతోనే సమాజ%శీ% లో గౌరవం సాధ్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం ఖిలా వరంగల్ మండలంలోని కరీమాబాద్, మధ్య కోటలలో గల ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను కలెక్టర్ సందర్శించారు. హాజరు పట్టికలు, రిజిస్టర్లు, తరగతి ఆమె గదులను పరిశీలించారు. కరీమాబాద్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమానికి కలెక్టర్ హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు ఖిలా వరంగల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 800 మంది చిన్నారులను చేర్పించామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారి సమస్యలు తెలుసుకోవడంతో పాటు వారి చదువు సామర్థ్యాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను స్వయంగా పరిశీలించిన కలెక్టర్ మధ్యాహ్న భోజన పథకం స్కూళ్లలో మెనూ ప్రకారం ఇస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అందిస్తున్న మధ్యాహ్న భోజనం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు గుణాత్మక విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్న సౌకర్యాలు వినియోగించుకుని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలన్నారు. నూతన మెను ప్రకారం పిల్లలకు పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో బోధిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఉచితంగా బుక్స్ నోట్ బుక్స్ యూనిఫార్మ్ ఇస్తోందని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్ మరుపల్లి రవి, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, డి ఈ ఓ జ్ఞానేశ్వర్, ఎం ఈ ఓ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జీఎంపీఎస్ మహాసభలను జయప్రదం చేయాలి

**జీఎంపీఎస్ జిల్లా మహాసభల కరపత్రాల ఆవిష్కరణ**

తొర్రూరు, జూన్ 18 వాయిస్ టుడే : గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మహబూబాబాద్ జిల్లా 3వ మహాసభలను సంఘం నాయకులు సభ్యులు గొల్ల కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిఎంపిఎస్ తొర్రూరు మండల అధ్యక్షులు ఎద్దు ఐలయ్య, మండల కోశాధికారి మేకల మధు లు పిలుపునిచ్చారు. బుధవారం తొర్రూరు మండలం మడూరు గ్రామంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిఎంపిఎస్ మహబూబాబాద్ జిల్లా 3వ సభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎద్దు ఐలయ్య, మేకల మధు లు సంయుక్తంగా మాట్లాడుతూ గొల్ల కురుపాలకు గొర్రెల పంపిణీ చేస్తానని గత కెసిఆర్ ప్రభుత్వం ఒక విడత పంపిణీ చేసి రెండో విడత పంపిణీ చేయకుండా మోసం చేసినందుకే గత కెసిఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గెలిపించుకుంటే ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా కేసీఆర్ బాటలోనే నడిచి గొల్ల కురుమల ఓట్లతో అధికారంలోకి వచ్చి ఓడెక్కేదాకా ఓడ మల్లన్న ఒడెక్లినంక బోడి మల్లన్న అనే రీతిగా ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ స్పందించి ఎన్నికలలో ఇచ్చిన హామీ గొల్ల కురుమలకు రెండో విడతగా 2 లక్షల రూపాయల నగదును లబ్ధిదారుల వ్యక్తిగత ఎకౌంట్లో వేస్తానన్న హామీని తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనియెడల గొల్ల కురుమలందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించడానికి వెనుకాడ బోమని హెచ్చరించారు. ఈనెల 22 ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న 3వ మహాసభలను గొర్ల కాపర్లు గొల్ల కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం నాయకులు గజ్జి యాకయ్య, తోకల మల్లయ్య, జీ. నర్సయ్య, మందపూరి శివ తదితరులు పాల్గొన్నారు.

# యాదవులకు మంత్రి పదవి ఇవ్వాలి

**అధిక సంఖ్య ఉన్న కులాలను విస్మరించడం దారుణం**

**సీఎం రేవంత్ రెడ్డి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి**

**నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలి**

**30న జరిగే యాదవుల ఆత్మగౌరవ సభకు భారీగా తరలిరావాలి**

**కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్**



హనుమకొండ, వాయిస్ టుడే: దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించడమే కాకుండా రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న యాదవ జాతికి కేబినెట్ లో చోటు లేకపోవడం సిగ్గుచేటని అఖిల భారత యాదవ సంఘం సభ్యుడు, కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. బుధవారం హన్మకొండ రాంనగర్ లో అఖిల భారత యాదవ సంఘం సభ్యులు రాజారాం యాదవ్, గోవర్ధన్ యాదవ్, సుందర్ రాజ్ లు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యేలు లేరు అనే సాకుతో యాదవ జాతిని వెనకబాటుకు గురిచేయవద్దని, వెంటనే మంత్రి పదవి కేటాయించాలని కోరారు. ప్రతీ జిల్లాలో, నియోజకవర్గంలో యాదవ కులస్తులు ఆవేదనతో ఉన్నారని చెప్పారు. నీతికి, నిజాయితీకి ప్రతీక యాదవ జాతి అని చెప్పే కాంగ్రెస్ పెద్దలు తక్షణమే మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మంచి మనస్సుతో అలోచించి యాదవ కులానికి పదవి కల్పించాలని విన్నవించారు. ఈనెల 30వ తేదీన యాదవుల ఆత్మగౌరవ సభ ఇందిరా పార్క్ లో నిర్వహిస్తున్నామని, యాదవ బిడ్డలంతా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునించారు.

అనంతరం యాదవ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 30న ఇందిరా పార్క్ లో యాదవ ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నామని రాజారాం యాదవ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కనివిప్పు కలిగేలా ఈ సభ ఉండబోతోందని పేర్కొన్నారు. సభను విజవంతం చేయడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా యాదవులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో యాదవులకు మంత్రి పదవి లేకపోవడం దుర్మార్గపు చర్య అని అభివర్ణించారు. హిందూ జాతికి భగవద్గీతను అందించిన జాతి యాదవ జాతి అని, తెలంగాణలో గోల్కొండను నిర్మించిన చరిత్ర యాదవ జాతిదని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మళ్లీ నింపబోయే కేబినెట్ పదవుల్లో యాదవ జాతికి పెద్ద పీట వేయాలని కోరారు. అలాగే జనాభా ధమాషా పద్ధతిలో యాదవులకు రావాల్సిన నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో జరిపిన సమగ్ర కుటంబ సర్వేలో ముస్లింలు లేకుండా బీసీలు 52 శాతం ఉన్నారని, కానీ ఇప్పుడు ముస్లింలను కలుపుకొని 56 శాతం బీసీలు ఉన్నారు అని చెప్పడం సిగ్గుచేటన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం స్థానిక సంస్థల్లో బీసీలకు అవకాశం కల్పించాలని కోరారు. యాదవులు, మున్నూరుకాపులు లేని మంత్రి మండలి ఉండటం బాధాకరమని పేర్కొన్నారు. కాంగ్రెస్ కు మున్నూరుకాపులు కే.కేశవరావు(కేకే), డీఎస్ లాంటి వారు ఎన్నో సేవాలు చేశారని చెప్పారు. బీసీలకు మంత్రి మండలిలో సమూచిత స్థానం కల్పించాలని బీసీ కులాల లెక్కన 9 మందికి చోటు కల్పించాలని కోరారు. యాదవులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న రెండో విడత గొర్రెల పంపిణీని వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం గోవర్ధన్ యాదవ్ మాట్లాడుతూ చరిత్రలో యాదవులు లేకుండా మంత్రి మండలి లేదని, యాదవ మంత్రి లేకుండా పాలన చేస్తున్న ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. యాదవులను మరిచిపోతే కచ్చితంగా తగిన మూల్యం చెల్లిస్తారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మా సత్తా చాటుతామని హెచ్చరించారు. మేకల కృష్ణ యాదవ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు మొదటి అడుగు వేసి ఓట్లు వేసింది యాదవ జాతి బిడ్డలేనని గుర్తు చేశారు. యాదవులకు మంత్రి పదవి ఇవ్వకపోవడంలో కాంగ్రెస్ ఉద్దేశం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ యాదవ్, గిరబోయిన రాజయ్య యాదవ్, మేకల కృష్ణ యాదవ్, మాదం రజనీ కుమార్, సిద్దిరాజు యాదవ్, గంద్రకోట రాకేష్ యాదవ్, పృధ్వి యాదవ్, ప్రమోద్ యాదవ్, సాయి యాదవ్, రాజు యాదవ్, బండి పర్వతాలు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న ఆలయం తిరుమల తరహాలో అభివృద్ధి




వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/ రాజన్న సిరిసిల్ల జిల్లా: దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయానికి మహర్దశ పట్టనుంది. ఆలయ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. వేములవాడను అభివృద్ధి చేయడం ద్వారా భక్తుల సంఖ్య పెరగడమే కాకుండా, ఈ ప్రాంతం పర్యాటకంగానూ వర్ధిల్లుతుంది. ఇప్పటికే గుడి చెరువు ట్యాంక్‌బండ్ అభివృద్ధి పనులు చివరి దశలో ఉన్నాయి. బండ్‌పై పార్కు నిర్మాణం దాదాపు పూర్తవచ్చింది. సమీపంలోని నాంపల్లిగుట్ట ఇప్పటికే పర్యాటక కేంద్రంగా ఆకట్టుకుంటోంది. దీని పక్కనే ఉన్న మధ్యమానేరు జలాశయం అందాలను గుట్ట పైనుంచి వీక్షించవచ్చు. మధ్యమానేరు వద్ద బోటు తదితర సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. వేములవాడ ఆలయాన్ని వందేళ్లకు సరిపడా మాస్టర్ ప్లాన్‌తో అభివృద్ధి చేయాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆధునిక వసతులతో కూడిన అనేక నిర్మాణాలు చేపట్టనున్నారు. ఇందులో క్యూ కాంప్లెక్స్, ఆలయానికి నాలుగు వైపులా ప్రాకారాలు, గోపురాలు, కల్యాణ మండపం, అవేటి మండపం, వసతి గృహాలు, ఆలయ కార్యాలయాలు, విశాలమైన నూతన ధర్మగుండం, యాగశాల, కోడె మొక్కులు, ఆధునిక కల్యాణకట్ట, తిరుమల తరహాలో నిత్యాన్నదాన సత్రం వంటివి ఉండనున్నాయి.

ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో గత ఏడాది నవంబర్ 20న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలువురు మంత్రులతో కలిసి రూ.76 కోట్లతో ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రూ.47 కోట్లతో రహదారి విస్తరణ పనులకు, రూ.35 కోట్లతో నిత్యాన్నదాన సత్రం నిర్మాణాలకు సైతం శంకుస్థాపనలు చేశారు. ఈ బడ్జెట్‌లో ఆలయ అభివృద్ధికి ఇప్పటికే రూ.150 కోట్లు కేటాయించారు. ప్రస్తుతం ఆలయం నుంచి మూలవాగు వంతెన వరకు రహదారి విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ రోడ్డును 80 అడుగులకు విస్తరించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి సుందరంగా తీర్చిదిద్దనున్నారు. ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను మూడు దశల్లో చేపట్టేందుకు దాదాపు రూ.550 కోట్ల అంచనాలతో ప్రణాళికలు సిద్ధం చేశారు. శృంగేరి పీఠాధిపతులను పలుమార్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ అధికారులు, స్థపతులు కలిసి సూచనలు పొందారు. ఆలయంలోని చారిత్రక, పురాణాల నేపథ్యం ఉన్న ఏ విగ్రహాలను ముట్టకుండానే ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఆలయాన్ని దాదాపు 40 ఎకరాలకు విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా మొదటి దశలో రూ.76 కోట్లతో చేపట్టే ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల టెండర్ ప్రక్రియ కొనసాగుతోంది. వేములవాడ అభివృద్ధి ఈ ప్రాంతానికి కొత్త శోభను తీసుకురానుంది.

## పాఠశాల విద్యాభివృద్ధి - సామాజిక బాధ్యత...



చేవెళ్ల.. జూన్ 18(వాయిస్ టుడే)శంకర్ పల్లి పట్టణంలోని మోడల్ పాఠశాలలో నిర్వహించిన 100 రోజుల ప్రణాళిక (విద్యార్థుల విద్యాపరమైన అభివృద్ధిని వేగవంతం చేయడానికి ఉద్దేశించిన ఒక ప్రత్యేక కార్యక్రమం) లో పాల్గొన్న చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, అనంతరం వివిధ ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26న జరిగే గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా మూడవ మహాసభను జయప్రదం చేయండి



సూర్యాపేట: ఈనెల 26న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని దురాజ్ పల్లి లింగమంతుల స్వామి దేవస్థాన కమ్యూనిటీ హాల్ లో జరిగే గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా మూడవ మహాసభ ను జయప్రదం చేయాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి అన్నారు. బుధవారం వి.ఎన్ భవన్ లో గొర్రెల, మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు రెండో విడత గొర్రెల పంపిణీ నగదు బదిలీ చేయాలని కోరారు.పశు వైద్యశాలలో ఖాళీలను భర్తీ చేయాలన్నారు. గొర్రెల మేకల పెంపకం దారుల సొసైటీలకు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గొర్రెలు,మేకల పశుగ్రాసం కోసం ప్రతి గ్రామం సొసైటీకి 10 ఎకరాల భూమి ప్రభుత్వం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన గొల్ల, కురుమలకు వృద్ధాప్య పెన్షన్ అందించాలన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన గొల్ల కురుమలకు 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలన్నారు. పెంపకం దారులు ఐక్యతగా ఉంటూ అన్ని రంగాలలో రాణించాలని, త్వరలో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికలలో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు, మేకల పెంపకం దారుల సూర్యాపేటజిల్లా జిల్లా గౌరవ అధ్యక్షులు మట్టిపల్లి సైదులు, ఉపాధ్యక్షుడు కంచు కోట్ల శ్రీనివాస్,రాజుల నాగరాజు, జిల్లా నాయకులు వేల్పుల వెంకన్న, గుండాల శివ పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ ద్వారా అత్యధిక లాభాలు

### వరికి ప్రత్యామ్నాయ పంటలుపై రైతులు శ్రద్ధ పెట్టాలి....

### సమీకృత వ్యవసాయ సాగు పద్ధతిని పరిశీలించిన.....

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట ,జూన్18 (వాయిస్ టుడే ప్రతినిధి ప్రతినిధి): ఆయిల్ పామ్ సాగు చేయటం ద్వారా అత్యధిక లాభాలు పొందవచ్చు అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ చివ్వెంల మండలము బి.చందుపట్ల గ్రామం లో గల మార్కాల వెంకట రెడ్డి ఆయిల్ పామ్ తోటను సందర్శించారు. ఈ సంధర్భంగా ఆయిల్ పామ్ సాగు వివరాలను, వారి క్షేత్రం లొ ఆయిల్ పామ్ తో పాటు మామిడి, కొబ్బరి, అన్నీ రకాల పండ్లు, నాటు కోళ్ళు మరియు గొర్రెల లను సమీకృత పద్దతిలో సాగు విధానం గురించి రైతు నుండి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఆయిల్ పామ్ సాగులో తీసుకోవాలిసిన యాజమాన్యంపై పలు సూచనలు చేశారు. జిల్లా లో ఆయిల్ పామ్ గెలల కోతలు ప్రారంభమైనందున ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకై అంధిస్తున్న ప్రోత్సాహకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయిల్ పామ్ ను సాగు చేయవలసిందిగా జిల్లా రైతులకు కలెక్టర్ సూచించారు.

సూర్యాపేట జిల్లాలో నాలుగేండ్ల క్రితం సాగు చేసిన ఆయిల్ పామ్ పంట చేతికి వస్తుండడం అలాగే గెలల ధర భారీగా పెరగడంతో రైతుల్లో నూతన ఉత్సాహం నెలకొంటోందని ఇన్నాళ్లు ఎప్పుడో నాలుగేళ్ళకి వచ్చే పంట కోసం ఇప్పటినుండే కష్టపడి సాగు చేయాలనుకున్న రైతులు కూడా ఇప్పుడు ఆయిల్ పామ్ ను సాగు చేసేందుకు మొగ్గు చూపుతున్నారని దీంతో జిల్లాలో సాగు పెరుగుతున్నదని తెలిపారు.జిల్లాలో ప్రస్తుతం 4885 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు అవుతుందని ఆయిల్ పామ్ పథకంలో పెట్టిన టార్గెట్ లో ఇప్పటి వరకు సుమారు 400 ఎకరాల్లో తాజాగా పంట చేతికి వస్తుండడంతో పంటను చూసిన ఇతర రైతులు ఆయిల్ పామ్ సాగుకు ఆకర్షితులవుతున్నారని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు పలు చర్యలు తీసుకుంటోందని దిగుబడి వచ్చేంత వరకు అంతర పంటల సాగుతో అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. వరి, పత్తి పంటలతో పోల్చితే రైతులు తక్కువ పెట్టుబడి, తక్కువ శ్రమతో మంచి లాభాలు సాధించే అవకాశం ఉందని దీంతో గత నాలుగేండ్లుగా జిల్లాలో ఆయిల్ పామ్ గణ నీయంగా పెరుగుతోందని

ఆయిల్ పామ్ మొక్కలను ఒకసారి నాటితే 30 ఏండ్ల వరకు దిగుబడి వస్తుందని నాటిన నాలుగో యేడు నుంచి పంట చేతికి వస్తుందని మొదటి నాలుగేండ్ల వరకు ప్రభుత్వమే నిర్వహణ ఖర్చులు భరిస్తున్నదని కలెక్టర్ అన్నారు.మొదటి మూడేండ్లు మొక్కజొన్న, పత్తి, వేరుశనగ లాంటి పంటలను అంతర పంటగా సాగు వేసుకోవ చ్చని నాలుగోయేడు నుంచి పంట ఎకరాకు కనీసం 8–10 టన్నులకు తక్కువ కాకుండా దిగుబడి వస్తుందని చెట్టు పెరిగే కొద్దీ మెలకువలు పాటిస్తూ 15 నుంచి 20 టన్నుల వరకు దిగుబడి రాబట్టవచ్చని తెలిపారు.

**ఆయిల్ పామ్ కు ప్రోత్సాహం..**

వరి, ఇతర సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా రైతులకు లాభాలు తెచ్చిపెట్టే ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని అన్నారు.నూనె వినియోగానికి తగినట్టు పంట లేకపోవడంతో ఏటా దిగుమతి చేసుకోవాల్సి వస్తుంది కాబట్టి ఫలితంగా ఆదాయం కోల్పోవడంతో పాటు అధిక ధరలకు నూనెలను కొనుగోలు చేయాల్సి వస్తున్నదని దీనిని నివారించేందుకు ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగుకు సబ్సిడీలు, ప్రోత్సాహకాలు అందించేందుకు రాష్ట్రంలో 2020–21 నుంచి ఆయిల్ పామ్ మిషన్ కొనసాగుతోందని అన్నారు. రైతులకు రాయితీలు ఇచ్చి సాగును ప్రోత్సహిస్తున్నారని ఆయిల్ పామ్ సాగుచేసే రైతులకు మొదటి నాలుగేండ్లలో అంతర పంటల సాగుకు, కలుపు తీయడానికి, ఇతర నిర్వహణ ఖర్చుల కోసం ప్రభుత్వం ఎకరానికి రూ.4,200 ఆర్థిక సాయం చేయటం జరుగుతుందని మార్కెట్ లో రూ.193 నుంచి రూ.200 ఉండే ఆయిల్ పామ్ మొక్కలను సబ్సిడీతో రూ.20కే రైతులకు అందిస్తోందని అలాగే డ్రిప్ సౌకర్యం కల్పించేందుకు యూనిట్ ఖర్చులో ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, బీసీలకు 90 శాతం, ఇతరులకు 80 శాతం సబ్సిడీగా అందిస్తోందని ఒక ఏకరానికి మొత్తం రాయితీ గా రూ. 50,918/- ప్రభుత్వం అంధిస్తున్నదని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

తుంగతుర్తి మండలం కేశవపురం గ్రామానికి చెందిన శివారులో తూము వెంకన్న, తూము సత్యనారాయణ 14 ఎకరాల విస్తీర్ణంలో గత మూడు సంవత్సరాల క్రితం ఆయిల్ ఫామ్ సాగు చేయగా మొదటి కోతను 13.06.2025 న కోశారని పంటను తుంగతుర్తి మండల కేంద్రంలో పతాంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ వారు ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో రైతు నేరుగా విక్రయించాడని మొదటి కోత లోనే పది టన్నులు దిగిబడి రావడంతొ రైతులు సంతోషంగా ఉన్నారని ప్రస్తుతం టన్ను ధర 18 వేల 748 రూపాయలు ఉండగా పది టన్నులకు గాను ఆ రైతుకు లక్ష 87 వేల రూపాయలు రావడంతొ ఆనంద పడుతున్నారని అధికారులు కలెక్టర్ కి వివరించారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ సంతోష్ కుమార్, ఉద్యానవన డివిజన్ అధికారిణి స్వాతి, మండల ఉద్యానవన అధికారి మహేష్, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు , పతంజలి కంపెనీ ప్రతినిధులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చెయ్యాలి

### సిపిఎం ఆధ్వర్యంలో రెండవ రోజు రిలేనిరాహార దీక్ష

తొర్రూరు, జూన్ 18 వాయిస్ టుడే : తొర్రూరు డివిజన్ కేంద్రంలోని గోపాలగిరి రోడ్డులో గత ప్రభుత్వం నిర్మించి పంపిణీకి నోచుకోక ప్రస్తుతానికి నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన నిరుపేదలకు పంపిణీ చెయ్యాలని తొర్రూరు సిపిఎం మండల పార్టీ కార్యదర్శి యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించాలని తొర్రూరు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష రెండవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యుడు ఎండి యాకూబ్, సిపిఎం నాయకులు సంయుక్తంగా మాట్లాడుతూ తొర్రూరు పట్టణ కేంద్రంలోని దుబ్బతండా సమీపాన గత ప్రభుత్వం అర్హులైన నిరుపేదల కోసం 280 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇండ్లను అర్హులైన పేదలకు ఇవ్వకుండా పూర్తిగా విస్మరించిందని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు ఇవ్వాలని గతంలో స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి, అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ వారు స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇండ్లను పంపిణీ చేయాలనే ఉద్దేశంతో నిరుపేదలతో కలిసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను మూడు రోజుల పాటు కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి వెంటనే స్పందించి అర్హులను గుర్తించి నిర్మించి ఉన్న 280 ఇళ్లను తక్షణమే నిరుపేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల దశలవారీగా నిరసన కార్యక్రమాలు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు డోనక దర్గయ్య, బిఎస్పి పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి ఈదునూరి ప్రసాద్, సామాజిక కార్యకర్త సురేష్ బాబు, బీఎస్పీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ సిపిఎం పార్టీ నాయకులు తిమ్మిడి రవి, ఎండి నజీర్, శోభ, కడుదుల శ్రీలత, రెడ్డబోయిన అరుణ, కుర్ర వరలక్ష్మి, ఎండి అమీన, సరోజ, ఎండి షమీన, రాయగిరి పద్మావతి, రెడ్డబోయిన యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి నారా లోకేష్ తో పాటు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్‌ను కలిసిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

(ఎన్టీఆర్ జిల్లా) విజయవాడ: భారత ఉపరాష్ట్రప్రతి జగదీప్ ధన్కర్ ను ఢిల్లీలోని ఆయన నివాసంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తో కలిసి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ను మంత్రి నారా లోకేష్ శాలువాతో సత్కరించి...226 రోజులపాటు 3,132 కి.మీ.ల మేర తాను చేసిన పాదయాత్రలో ఎదురైన అనుభవాలను కళ్లకుకడుతూ రూపొందించిన యువగళం పుస్తకాన్ని అందజేశారు. పాదయాత్ర ద్వారా ఎపి ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్ ను ఉపరాష్ట్రపతి ధన్కర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు లావు కృష్ణదేవరాయలు, మాగుంట శ్రీనివాసుల రెడ్డి, సానా సతీష్ బాబు, బైరెడ్డి శబరి పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు పరిష్కారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల.. జూన్ 18(వాయిస్ టుడే)నవాబ్ పేట్ మండలం ఎమ్మెల్యే స్వగ్రామం చించల్ పేట్ గ్రామంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. నవాబ్ పేట్ మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫార్మ్, టెక్స్ట్ బుక్స్ మరియు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వైర్లు తెగిపడి పాడి గేదె మృత్యువాత

### విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగిందని బాధిత రైతు ఆరోపణ

చేవెళ్ల...జూన్18(వాయిస్ టుడే) ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తెగిపడి ఓ పాడి గేదె మృత్యువాత పడిన ఘటన మంగళవారం మండలంలోని ముడిమ్యాల గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. గేదె యాజమాని జుకంటి బుచ్చయ్య గ్రామంలోని మరొకరి బీడు పొలంలో తన పాడి గేదెను మేపుతుండగా, గేదె మేస్తూ, మేస్తూ పొలం గట్టుకు వెళ్లింది. ఆ పొలం గట్టు సమీపంలో విద్యుత్ వైర్లు భూమి మీద వేలాడుతుండడంతో ఆ వైర్లు గేదెకు తగిలి అక్కడికక్కడే మృత్యువాత పడింది. గేదె మృతి చెందడంతో తాము జీవనాధారం కోల్పోయ్యామని యజమాని బుచ్చయ్య తన రూ.50వేల పైన గేదెను కోల్పోయిన మనీ తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగిందని బాధితుడు ఆరోపించారు.విద్యుత్ అధికారులు ఇకనైనా చర్యలు తీసుకొని తమకు న్యాయం జరిపించాలని రైతు కోరాడు.

## ఆర్మీ జవాన్ బలవన్మరణం



శాయంపేట (వాయిస్ టుడే): మండలంలోని మైలారం గ్రామానికి చెందిన అకిరెడ్ల ప్రవీణ్ ఆర్మీ జవాన్ గా గత 9 సంవత్సరాలనుండి దేశానికి సేవలందిస్తున్నాడు. అంతేకాకుండా ప్రవీణ్ వాలీబాల్ క్రీడాకారునిగా దేశ, రాష్ట్ర స్థాయిలో అనేక పోటీలలో పాల్గొని జట్టుకు ఎన్నో విజయాలను అందించాడు. అదే విధంగా తన సొంత గ్రామంలో మరియు మండల వ్యాప్తంగా ఎంతోమందిని జిల్లా, రాష్ట్ర స్థాయి ఆటగాళ్లుగా తీర్చిదిద్దాడు. అలాంటి గొప్ప మనసున్న ప్రవీణ్ ను విధి వక్రీకరించింది.కొన్నేళ్ల క్రితం నాగారం గ్రామానికి చెందిన అమ్మాయితో వివాహం జరిగింది, వివాహం జరిగిన కొన్ని రోజుల తర్వాత నుండి అమ్మాయి, ఆమె తండ్రి, తల్లి, సోదరుడు అతన్ని మానసికంగా హింసించడం మొదలుపెట్టారు. మరియు అతను జవాన్ గా విధులు నిర్వహించే బెటాలియన్ వద్దకు వెళ్లి తనపై లేనిపోని అబాండాలను మోపారు, అతనిపై పోలీస్ స్టేషన్లో కేసు సైతం పెట్టారు. చేయని తప్పులకు తనపై వస్తున్న ఆరోపణలపై తీవ్ర మనస్తాపం చెందిన ప్రవీణ్ గత వారం రోజుల క్రితం తన భార్య మరియు ఆమె కుటుంబ సభ్యుల వేధింపులు తాళలేక పురుగుల మందు తాగి వారం రోజులు మృత్యువుతో పోరాడి బుధవారం ఉదయం ప్రాణాలు వాడిలాడు.దేశానికి సేవలందిస్తూ అందరితో కలుపుగోలుగా ఉండే ప్రవీణ్ చనిపోవడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.



## ఏరియాలోని అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగా బూట్ క్యాంపు నిర్వహణ

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 18: బుధవారం న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వము కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు కోల్ ఇండియా అనుబంధ బొగ్గు సంస్థల నందు 14.06.2025 నుండి 20.06.2025 కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్ డిపార్ట్మెంట్లలో యోగ బూట్ క్యాంపులను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం ఈ యోగా క్యాంప్ నిర్వహణ యొక్క ముఖ్య ఉద్దేశం ఉద్యోగుల ఆరోగ్యపరమైన శ్రేయస్సు దృష్ట్యా రూపొందించబడ్డ ఈ శిక్షణ శిబిరాలు శారీరక-మానసిక ప్రశాంతతకు, ధృఢతమును పెంపొందించుదన్ని తోడ్పడుతుందని, సంస్థ ఉద్యోగుల శ్రేయస్సును పెంపొందిస్తూ, ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని కల్పించడమే సంస్థ యొక్క ప్రధాన లక్ష్యం అని అన్నారు, ఉద్యోగులందరూ యోగ ప్రాముఖ్యత తెలుసుకొని వారి యొక్క రోజువారి కార్యక్రమాలలో కొంత సమయమును యోగాకు కేటాయించి వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. "యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాక, మానసిక స్థిరత్వాన్ని కలిగించే సాధనం. ఇది ఉద్యోగుల్లో ఒత్తిడిని తగ్గించి, ఏకాగ్రతను పెంపొందించి, పనితీరును మెరుగుపరుస్తుంది" అని అన్నారు.

ఈ యోగ బూట్ క్యాంపులో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్ డిపార్ట్మెంట్లలో ఈ యోగ బూట్ క్యాంప్ లను నిర్వహిస్తున్నారు అందులో భాగంగా బుధవారం న యోగ బూట్ క్యాంప్ నిర్వహణ ఏరియా వర్క్ షాప్ పీవీకే.5ఇంక్లైన్ మైన్‌లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పివికే.5 ఇంక్లైన్ మైన్ మేనేజర్ శ్యామ్ ప్రసాద్, అనిల్ సాగర్ (అదనపు మేనేజర్), శ్రీ సాయి పవన్ (ఏఐటీయూసీ అసిస్టెంట్ పిట్ సెక్రటరీ), చిల్ల రాజయ్య (ఐఎన్‌టీయూసీ పిట్ సెక్రటరీ), అలాగే ఏరియా వర్క్ షాప్ డిజిఎం(ఈ%ఎం) టి. శ్రీకాంత్, అధికారులు అనిల్, ఎ.ఉపేందర్, బి.శంకర్, ఏరియా వర్క్ షాప్ ఫిట్ సెక్రెటరీ సత్తార్ పాషా ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.



## భూ భారతి అవగాహన సదస్సులతో రైతుల సమస్యలకు పరిష్కారం

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జూన్ 18: (జడ్చర్ల )నవాబు పేట్ : భూభారతి రెవెన్యూ సదస్సుల తో రైతులకు భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.బుధవారం నవాబుపేట్ మండలం పరిధిలోని కొల్లూరు గ్రామంలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన"భూభారతి చట్టం–2025"పై రైతులకు అవగాహన కల్పించేందుకు,భూభారతి రెవిన్యూ సదస్సులను ప్రతి రెవిన్యూ గ్రామంలో మండల తహసిల్దార్,నయాబ్ తహసిల్దార్ నేతృత్వంలో రెండు బృందాలు ప్రతిరోజు రెండు గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహించేలా ఏర్పాట్లు చేశామని,రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు కార్యాలయాల చుట్టూ తిరగకుండా రెవిన్యూ అధికారులే మీ గ్రామాలకు వచ్చి నీ సమస్యలను తెలుసుకొని,ఆ సమస్యలను పరిష్కరించే దిశలో వారు పనిచేస్తారని,రైతులు మీ సమస్యలను దరఖాస్తుల(అర్జీల)రూపంలో రెవిన్యూ అధికారులకు ఇచ్చి,మీ భూ సమస్యలను పరిష్కరించుకోవాలి అంటూ రైతుల అందించిన దరఖాస్తును ఆమె స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ బాకారాజు శ్రీనివాస్,నయాబ్ తహసిల్దార్ సువర్ణ,మండల ఏపిఎం వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,నాయకులు రాజు,తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

సూర్యాపేట: సూర్యాపేట పట్టణంలోని తాళ్ల గడ్డ కు చెందిన రాపర్తి మల్సూర్ ఇటీవల గుండెపోటుతో మరణించారు. దీంతో వారి కుమారుడైన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, రాపర్తి రమేష్ గౌడ్ లను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి పరామర్శించారు. అలాగే ఇటీవల కక్కిరేణి శివకుమార్ బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులు కక్కిరేణి సత్యనారాయణ ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాపర్తి మల్సూర్ గౌడ్ చనిపోవడం బాధాకరమన్నారు. అలాగే యువకుడిగా ఉన్న కక్కిరేణి శివకుమార్ చిన్నతనంలో చనిపోవడం బాధాకరమని అన్నారు. వీరి ఇద్దరి మరణం ఆ కుటుంబ సభ్యులను శోకసముద్రంలో నెట్టి వేసింది అన్నారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళి అర్పించారు.ఆమె వెంట సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కోడానికి బిఆర్ఎస్ సిద్ధం

**కాంగ్రెస్ కు చరమగీతం పాడేందుకు స్థానిక సంస్థలే వేదిక కానున్నాయి**

**ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం అరెస్టులు చేయడం మానుకోవాలి**

**రైతులకు రైతు భరోసా ఎన్నికల స్టంట్‌లో భాగమే**

**బి ఆర్ ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్**



సూర్యాపేట, జూన్ 18(వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బిఆర్ఎస్ పార్టీ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని కాంగ్రెస్ కి చరమగీతం పాడేందుకు స్థానిక సంస్థల ఎన్నికలు వేదిక కానున్నాయని బి ఆర్ ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. బుధవారం జిల్లా బి.ఆర్.ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ ఎన్నికలు కావాలని మొదటి నుంచి బిఆర్ ఎస్ కోరుతుందని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు ఆలస్యం కావడంతో గ్రామాల్లో సమస్యలు పేరుకుపోతున్నాయన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా బీసీలకు ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అనేక ఎన్నికల్లో బీసీలకు ఎన్నో హామీలు ఇచ్చి అమలు చేయలేదని రాజ్యాంగపరంగా కాకుండా పార్టీపరంగా బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామనే తప్పుడు మాటలు మానుకోవాలి అన్నారు. గతంలో జరిగిన కులగణనలో కూడా బీసీల జనాభాను తగ్గించి 56% గా చూపించి బీసీలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు బీసీలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాళేశ్వరం విషయానికి వస్తే కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, ఈటెల రాజేందర్ ల వివరణలను తీసుకున్న ఘోష్ కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని మీనట్స్ ఇవ్వాలని అడగగా నేటి వరకు ఇవ్వకుండా దాట వేస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు మంత్రివర్గ ఆమోదంతో ప్రణాళిక బద్ధంగా ఇంజనీర్ల సూచన మేరకు కట్టడం జరిగిందని కెసిఆర్ పై, బిఆర్ఎస్ పార్టీపై కోపంతో కూలిన పిల్లర్ ను వంకగా చూపి కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును మూలకు పెట్టిందన్నారు. కేటీఆర్ ఈ కార్ రేస్ నిర్వహణ మంత్రివర్గ ఆమోదంతో జరిగిందని చెల్లింపులు కూడా సక్రమంగా జరిగాయని స్పష్టత ఇచ్చారన్నారు. కాంగ్రెస్ హామీలపై ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై 16 మాసాల్లో 15 కేసులు పెట్టి ప్రజలను రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరు ప్రశ్నించవద్దని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దర్యాప్తు సంస్థలతో కలిసి బెదిరింపులకు పాల్పడడం మానుకోవాలన్నారు. రైతంగానికి యాసంగి రైతు భరోసాను ఇవ్వకుండానే వానాకాలం రైతు భరోసాను ఎన్నికల స్టంట్ లో భాగంగా ఇస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలను అమలు చేయకుండా గ్రామాల్లో కెసిఆర్ చేసిన ప్రతి కార్యక్రమాన్ని కనుమరుగు చేసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. గ్రామాల్లో కనీసం కాలువలు తీసేందుకు బ్లీచింగ్ వేసేందుకు చర్యలు చేపట్టడం లేదన్నారు. రాష్ట్రంలో బీసీలకు మంత్రి పదవులు కార్పొరేషన్ చైర్మన్లు ఇవ్వలేదని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల చేతుల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ భిక్ష కాదని బీసీల హక్కు అని రాజ్యాంగంలో బీసీల రిజర్వేషన్ పెంచుతూ చట్టం చేయాలన్నారు. కెసిఆర్ సాధించిన తెలంగాణ రాష్ట్రంలో పదవులు అనుభవిస్తున్న మీరు కెసిఆర్ పై కేసు పెట్టే అంత పెద్ద వాళ్ళు అని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి మంత్రులపై చేస్తున్న ఆరోపణలను, పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలని అన్నారు. రైతు భరోసా ఎన్నికల స్టంట్ లో భాగమేనని రైతులకు కేసిఆర్ ఇచ్చిన ఐదు లక్షల రైతు బీమాకు ఎగనామం పెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు ఉప్పల ఆనంద్, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ ఎంపీపీ నెమ్మది భిక్షం, మాజీ జెడ్పీటీసీ జిడి భిక్షం, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మడిపల్లి విక్రమ్ తదితరులు ఉన్నారు.



## దామరతోగులో పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్

**దామెరతోగు,నేతకాని గుంపు ఆదివాసీ ప్రజలకు దోమతెరలను పంపిణీ చేసిన గుండాల పోలీసులు**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 18: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు బుధవారం గుండాల మండలంలోని దామరతోగు గ్రామంలో నేతకాని గుంపులో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి.నరేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ ప్రజలు మావోయిస్టులకు ఎట్టి పరిస్థితుల్లో సహకరించవద్దని తెలిపారు.ప్రజలు ప్రభుత్వానికి సహకరిస్తూ అభివృద్ధి దిశగా పయనించాలని తెలిపారు. అభివృద్ధిని అడ్డుకునే మావోయిస్టులకు సహకరించవద్దని తెలిపారు. మావోయిస్టులవి కాలం చెల్లిన సిద్ధాంతాలని తెలిపినారు.ఇల్లందు డీఎస్పీ చంద్రభాను మాట్లాడుతూ యువత,పిల్లలు విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు. అసాంఘీక శక్తులకు సహకరించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేస్తూ అనవసరంగా కేసుల,జైలు పాలు కావద్దని సూచించారు. వర్షాకాలంలో తమ ఇండ్ల చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అధికంగా మురుగు నీరు చేరడం వలన దోమలు అధికమై డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ వంటి విషపూరిత జ్వరాల బారిన పడే అవకాశం ఉందని అధికారులు సూచించారు.అనంతరం అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ డీఎస్పీ చంద్రభాను తమ చేతుల మీదుగా అక్క నివసించే ప్రజలకు 50 దోమ తెరలను పంపిణీ చేశారు.పిల్లలకు నోట్ బుక్స్,పెన్నులు పంచారు.మొబైల్ నెట్వర్క్ సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు.దోమతెరల పంపిణీకి సహకరించిన ప్రాజెక్ట్ హీలింగ్ ఫౌండేషన్ మెంబర్ పాషా ను అడిషనల్ ఎస్పీ ఆపరేషన్ నరేందర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గుండాల సిఐ రవీందర్,ఎస్సై రవూఫ్ గుండాల పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## పూసాలలో ఘనంగా ముదిరాజ్ కులస్తుల పెద్దమ్మ తల్లి, పోచమ్మ బోనాలు



సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా జూన్–18 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి పూసాల లో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి, పోచమ్మ బోనాలు, బుధవారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం, వైస్ ప్రెసిడెంట్ చొప్పరి శ్రీనివాస్,ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మ తల్లికి మహిళలు తలపై బోనం పాలు, పెరుగు, బెల్లం వంటి వాటితో చేసిన నైవేద్యం పెట్టుకొని, డప్పు చప్పుళ్ల, నడుమ నైవేద్యాలతో బోనం ఎత్తుకొని శివసత్తుల పూనకాల మధ్య పురవీధుల గుండా అమ్మవారి ఆలయానికి చేరుకొని మొక్కులు సమర్పించారు.ఈ సందర్భంగా గుర్రాల మల్లేశం మాట్లాడుతూ ప్రతి ఏటా పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితీ గా వస్తుందన్నారు. అలాగే ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా పడి ప్రజలందరూ పాడిపంటలతో సంతోషంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం,వైస్ ప్రెసిడెంట్ చొప్పరి శ్రీనివాస్, కార్యదర్శి కంకణాల సతీష్, మాజీ పద్మాలుగవ వార్డు కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్,డైరెక్టర్లు సనవేణి లక్ష్మయ్య, కంకణాల కనకయ్య, భూతగద్ద కనకయ్య, ఉస్తెం లక్ష్మీనారాయణ, కంకణాల శ్రీనివాస్, పోచవేణి రవి, మాజీ ఎంపీటీసీ కంకణాల ఆశాలు, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ ప్రెసిడెంట్ ఉస్తె%శీ% రవి, పదమూడవ వార్డు ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు సిద్ధ తిరుపతి, గుర్రాల కిరణ్, ఉస్తెం శ్రీనివాస్, మహిళలు యువతి యువకులు ముదిరాజ్ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## దళితులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది

**ఎస్సి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వల్లూరి రాజా**



విజయవాడ: దళితులకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ తోడుగా ఉంటుందని ఎస్సి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వల్లూరి రాజా అన్నారు… తాడేపల్లిలో మాదిగల రాష్ట్ర కార్యలయంలో జరిగిన సీఓపి సమావేశంలో పాల్గొన్న రాజా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దళితులకు అన్నీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని నిర్ణయం తీసుకుంటుందని,ఎస్సి కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసి అండగా ఉంటుందని అన్నారు. సీఎం చంద్రబాబు రాజకీయ విబేధాలు లేకుండా అందరికీ రుణాలు మంజూరు చేయాలని కోరారని గత ప్రభుత్వం లో ఐదు ఏళ్ల పాటు బడుగు బలహీన వర్గాలకు ఎటువంటి రుణాలు ఇవ్వలేదని అన్నారు.ప్రభుత్వం అందరికీ న్యాయం చెయ్యటానికి సిద్ధంగా ఉందని అన్నారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్పర్సన్ దా ఉండవల్లి శ్రీదేవి, మాల కార్పొరేషన్ చైర్ పర్సన్ , ఎస్సి కార్పొరేషన్ ఎండి ఎం ఎం నాయక్,కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## రైతు మిత్ర ఫెస్టిలైజర్స్ సందర్శించిన తహాశీల్దార్



ముదిగొండ మండలం జూన్ 18 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన నక్కని మురళీ వెంకట గిరి క్రాస్ రోడ్ నందు గత కొద్ది రోజుల క్రితం రైతు మిత్ర ఫెస్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ షాపును ప్రారంభించారు షాపు యజమాని ఆహ్వానం మేరకు ముదిగొండ మండల తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ వెంకట గిరి క్రాస్ రోడ్ నందు రైతు మిత్ర ఫెస్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ షాపును సందర్శించి షాపు యజమానికి పలు సూచనలు చేశారు.

## మంత్రి పొంగులేటి, సిఎస్‌లను కలిసిన జిల్లా కలెక్టర్



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: ఇటీవల హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని బుధవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మొక్కను అందజేశారు. అదేవిధంగా సచివాలయంలోని సిఎస్ ఛాంబర్ లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావును జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధికి సంబంధించిన విషయాలు, ప పథకాల అమలుపై వారు కలెక్టర్ తో చర్చించారు.